

# మనం


తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

శుక్రవారం 25- 04 - 2025 | 4 పేజీలు




# ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసి ఆర్థిక పరిస్థితిని అప్పులపాలు చేసిన జగన్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దు

### మంత్రి నిమ్మల రామానాయుడు

పాలకొల్లు, ఏప్రిల్ 25,మనం ప్రతినిధి :పాలకొల్లు నియోజకవర్గంలో రూ 80 కోట్లతో జలజీవన్ మిషన్ పథకం ద్వారా ప్రజలకు సురక్షిత తాగునీరుని ఇంటింటికి అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టామని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆయన గురువారం యలమంచిలి మండలంలో మన రైతు మన రామానాయుడు కార్యక్రమంలో రూ రెండు కోట్ల 20 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 29 లక్షలతో చింతదిబ్బ గ్రామంలో నక్కల కలవర్ట్ వద్ద నక్కల మేజర్ డ్రైన్ పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన,మరో 25.30 లక్షలతో మైనర్ డ్రైన్స్ త్రవ్వ పనులు ప్రారంభం, 21.75 లక్షలతో నారిన మెరక గ్రామంలో ఇలపకుర్రు చానల్ పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు,27.50 లక్షలతో నారిన మెరక గ్రామంలో గ్రామ పంచాయతి దగ్గరలో జల జీవన్ మిషన్ త్రాగునీటి పథకం పనులకు, 34.40 లక్షలతో గంగడు పాలెం గ్రామంలోగ్రామ పంచాయతి దగ్గరలో జల జీవన్ మిషన్ త్రాగునీటి పథకం పనులకు, 53.30 లక్షలతో గంగడు పాలెం గ్రామంలో వడ్డి లంక చానల్ పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు, 10.50 లక్షలతో

**లక్ష్మీ పాలెం గ్రామంలో బ్యాంక్ కెనాల్ పటిష్ట (సి.సి. వాల్) పనులకు, 22 లక్షలతో**

లక్ష్మీ పాలెం గ్రామంలో బ్యాంక్ కెనాల్ చివర జల జీవన్ మిషన్ త్రాగునీటి పథకం పనులకు కూటమి నాయకులతో కలిసి భూమి పూజ జరిపి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులు, ప్రజలు ముఖ్యంగా పెద్ద సంఖ్యలో మహిళలు స్వాగతం పలికి పూల వర్షం





కురిపించారు ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున పనులు చేపడుతున్నామన్నారు. రైతాంగానికి మేలు జరిగే పనులకు ప్రాధాన్యతనిస్తూ 42 కోట్లతో పలు అభివృద్ధి పనులు సరవేగంగా జరుగుతున్నాయి అన్నారు. ప్రధానంగా వంటకాలవల వెంబడి గ్రావెల్ రహదారి నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. రూ ఎనిమిది కోట్లతో గోదావరి ఏటిగట్టు పటిష్ట పనులు జరుగుతున్నాయని, మరో 8 కోట్లతో ఎలమంచిలి నుంచి చించినాడ వరకు ప్రతిపాదనలు పంపామని, నిధులు రాగానే ఆ పనులు మొదలు పెడతామన్నారు. భవిష్యత్తులో నియోజకవర్గంలో కంచి స్తంభం పాలెం నుంచి బాడవ వరకు గోదావరి ఏటిగట్టు ను పటిష్ట పరుస్తామని మంత్రి రామానాయుడు తెలిపారు. గత జగన్ ప్రభుత్వంలో గోదావరి వరదలు వస్తే నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదని, వరద నివారణ చర్యలను గ్రామస్తులే స్వచ్ఛందంగా చేపట్టారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా నియోజకవర్గ అభివృద్ధికి వందల కోట్ల నిధులు తీసుకువస్తున్నానని, ప్రతిరోజు అభివృద్ధి పనులు మొదలవుతున్నాయని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను పడే తపనను అర్థం చేసుకొని భవిష్యత్తులోనూ కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని మంత్రి రామానాయుడు కోరారు. ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసి ఆర్థిక పరిస్థితిని అప్పులపాలు చేసిన జగన్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు. వైకుంఠపాళీ మాదిరిగా చంద్రబాబు మన అభివృద్ధి కోసం ఒక్కొక్క మెట్టు పైకి తీసుకు వెళుతుండగా జగన్ పాముల కాటు వేసి కిందకు తీసుకువచ్చేస్తున్నాడని దీనిని ప్రజలు అర్థం చేసుకోవాలని మంత్రి రామానాయుడు తెలిపారు.ఈ సందర్భంగా ప్రొక్లెయినర్ నడిపి మట్టిని తవ్వి తీశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మామిశెట్టి పెద్దిరాజు, కడలి గోపి, అరిమిల్లి శ్రీనివాస్, చిట్టూరి సీతారామాంజ నేయులు,మాతా రత్నరాజు, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి నాందేండ్ల దృష్టికి వెబ్ ల్యాండ్ సమస్య





కుక్కునూరు, ఏప్రిల్ 24. ( మనం న్యూస్ ). ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఇంచార్జ్ మంత్రి , పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నియోజకవర్గం పర్యటన నేపథ్యంలో కుక్కునూరు మండల జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్ ఆధ్వర్యంలో మండలంలో నెలకొన్న వెబ్ ల్యాండ్ సమస్యను మంత్రి నాందేండ్ల మనోహర్ దృష్టికి తీసుకోనివెళ్లారు. వెబ్ ల్యాండ్ ఆగి ఏళ్ళు గడుస్తున్నా అధికార యాత్రంగం పట్టించుకోవడం లేదు అనిదానివల్ల ముంపులేని భూములుకు సైతం పంట ఋణం రైతు భరోసా, పీఎం కిసాన్ వంటివి రావు అని అలానే అని పంట ఇన్సూరెన్స్, వ్యవసాయం పనిముట్లుకు రైతులకు సబ్సిడీ నోచుకోవడం లేదు అనిపండ్ల తోటలు, పామోయిల్ వంటి సాగుకు ప్రభుత్వం అందించే ప్రోత్సహం కూడా అందడం లేదు అని అత్యవసరలకు భూమి క్రయ, విక్రయలు కూడా జరగక రైతులు ఇబ్బంది పడుతున్నారు అని అలానే పోలవరం పరిహారం లో భాగంగా గిరిజన రైతులకు ఇచ్చిన భూమలకి సైతం పట్టా, సరిహద్దు నేటికి చూపలేదు అని కావున ఈ యొక్క వెబ్ ల్యాండ్ సమస్యను త్వరగతినా పరిష్కారం చూపి మరల వెబ్ ల్యాండ్ పునఃప్రారంభం చేసి రైతులను ఆదుకోవాలని వినతిపత్రం రూపంలో మంత్రికి నాందేండ్ల మనోహర్ కి అందిచారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్, ఉపాధ్యక్షులు మంత్రి గోపాల కృష్ణ, జనసేన నాయకులు చల్ల కోటి నాయుడు, గాడిద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్నను దర్శించుకొన్న యువ నాయకుడు బండారు సంజీవ్



వేద పండితుల తో కలిసి స్వాగతం పలికిన ఆలయ డిప్యూటీ కమీషనర్.



ఆత్రేయపురం ఏప్రిల్ 24 మనం న్యూస్. కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి గాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యనందరావు కుమారుడు నియోజకవర్గ యువనాయకుడు గురువారం సందర్శించారు. ఆయనకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రదరరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. సంజీవ్ స్వామి వారి దర్శనం అనంతరం ఆశీర్వచనం తో వేద మంత్రోచ్చారణతో పండితుల దీవించారు. ఈ సందర్భంగా సంజీవ్ ఆలయానికి సంబంధించి జరుగుతున్న అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బండారు సంజీవ్ తో పాటు సాధనాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తాడిమళ్లలో విద్యుత్ షాక్ తో యువకుడు మృతి





### నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి స్వయంగా పరామర్శించిన మంత్రి కందుల దుర్గేష్

### బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ

### విద్యుత్ శాఖ ద్వారా పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానని వెల్లడి

నిడదవోలు ఏప్రిల్ 24 మనం న్యూస్ తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం తాడిమళ్ల శివారులో కొబ్బరికాయలు కోస్తూ కరెంట్ షాక్ తో మృతి చెందిన కోలా ధనరాజు (22) ను మంత్రి కందుల దుర్గేష్ పరామర్శించారు. వివరాల్లోకి వెళ్తే గురువారం మధ్యాహ్నం దినచర్యలో భాగంగా కోలా ధనరాజు యధావిధిగా కొబ్బరితోటకు వెళ్లారు. కొబ్బరికాయలు తీస్తూ కొబ్బరి ఆకు త్రీఫేస్ వైర్ మీద పడటంతో షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని కోలా ధనరాజ్ మృతదేహాన్ని స్వయంగా పరిశీలించి పరామర్శించారు. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. విద్యుత్ శాఖ ద్వారా పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రస్తుతం చేతికి వచ్చిన కొడుకును కోల్పోయి తీవ్ర దుఃఖంలో ఉన్న కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. విద్యుత్తు ప్రమాదాల్లో తరుచూ మానవులు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు మనసును కలచివేస్తున్నాయన్నారు. బంగారు భవిష్యత్ ఉన్న యువకులు గోదావరిలో మునుగుతూ, ఇలా కరెంట్ షాక్ తో మృతి చెందడం బాధా కరం అని ఆవేదన వ్యక్తం చేసారు.. మృతి చెందిన యువకుడికి జనసేన సభ్యత్వం ఉన్నట్లు తెలిసిందని, పార్టీ తరపున సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటా అన్నారు. కొబ్బరి కార్మికులు విద్యుత్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరికి విద్యుత్ పై అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యుత్ శాఖపై ఉందన్నారు.

## టూరిజం ప్యాకేజీలపై పర్యాటకులకు అవగాహన కల్పించాలి

### కరపత్రాలను ఆకర్షణీయంగా రూపొందించండి

### గైడ్ల నియామకం, శిక్షణపై ప్రత్యేక దృష్టిపెట్టండి

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ ఎప్పుడు 24 మనం ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లాను పర్యాటక హబ్గా తీర్చిదిద్దే క్రమంలో పర్యాటకులకు మధురానుభూతి మిగిల్చేలా రూపొందించిన ప్రత్యేక ప్యాకేజీలపై పర్యాటకులకు అవగాహన కల్పించాలని, ఇందుకు సంబంధించి కరపత్రాలను ఆకర్షణీయంగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్లో కలెక్టర్ లక్ష్మీశ.. టూరిజం ప్యాకేజీపై పర్యాటక, ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీటీడీసీ) అధికారులతో పాటు వివిద భాగస్వామ్య పక్షాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు రోజులు, మూడు రోజులు, నాలుగు రోజుల పర్యాటక ప్యాకేజీల వివరాలతో రూపొందించిన కరపత్రాలను పరిశీలించారు. ప్యాకేజీల కింద సందర్శనకు వీలయ్యే ప్రాంతాలు, ప్యాకేజీల ధరలు, పర్యాటకులకు కల్పించే వివిధ సౌకర్యాలు తదితర వివరాలతో రూపొందించిన కరపత్రాల్లో చేయాల్సిన మార్పులు, చేర్పులపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హోటళ్లు, ట్రావెల్ తదితర విభాగాల అసోసియేషన్లతో పాటు వివిధ భాగస్వామ్య పక్షాలతో పలు దఫాల్లో సమావేశాలు నిర్వహించి రూపొందించిన పర్యాటక ప్యాకేజీలపై విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించాల్సిన అవసరముందన్నారు. ఇందుకు అవసరమైన ప్రచార సామగ్రిని సిద్ధం చేయాలన్నారు. చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక పర్యాటక ప్రదేశాల విశిష్టతను పర్యాటకులకు వివరించేందుకు వీలుగా గైడ్లను గుర్తించాలని, త్వరితగతిన వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.సమావేశంలో జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, ఏపీటీడీసీ-సీఆర్వో సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో ఏరులై పారుతున్న నాటు సారా, ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ యంత్రాంగం



గొల్లప్రోలు ఏప్రిల్ 24 మనం న్యూస్, గొల్లప్రోలు మండలం చందుర్తి కొడవలి చిన్న జగ్గంపేట ఏ విజయనగరం తాటిపర్తి దుర్గాడ ఇలా పల్లె గ్రామాలలో కొంతమంది అక్రమార్కులు అక్రమ నాటు సారావ్యాపారాన్నిజీవన వృత్తిగామార్చుకుని ప్రభుత్వ నిబంధనలకువిరుద్ధంగాఎంచుకుని స్థానిక వీఆర్వోలు పంచాయతీ సెక్రెటరీ లు అండదండలతో నాటు సారా అమ్మకాలు గ్రామీణప్రాంతాలలోజోరుఅందుకున్నాయని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు వివరాల్లోకి వెళితే గొల్లప్రోలు మండలం చిన్న జగ్గంపేటలో నిబంధనలకు విరుద్ధంగాఅక్రమ గా ఇతర ప్రాంతాల మద్యంనాటు సారా విక్రయాలు జోరుగా సాగుతున్న నేపథ్యంలో నిరోధించాల్సిన ఎక్సైజ్ పోలీస్ అధికారులు చోద్యం చూస్తున్నారు అన్న విమర్శలు వినిపిస్తున్నాయి అలాగే చిన్న జగంపేట గ్రామ సచివాలయం ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలంనాటుసారావిక్రయాల స్థావరంగా మారిపోయిందని సంబంధిత పంచాయతీ శాఖ అధికారులు అక్కడ పాలకవర్గం పట్టించుకున్న వారు కరువయ్యారని చిన్న జగ్గంపేట ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీనిపై కాకినాడ జిల్లాఉన్నతాధికారులు అక్రమ మద్యం నాటు సారావిక్రయాలను నిరోధించి ఎంతో విలువైన ప్రభుత్వ భూమిని కబ్జాదారుల కోరల నుండి కాపాడాలని చిన్న జగ్గంపేట ప్రజలు పంచాయతీ శాఖ అధికారులను డిమాండ్ చేస్తున్నారు అలాగే చిన్న జగంపేటలో కొంతమంది యువత నాటుసారాలకుబానిసలుగామారి జీవితాల ను బొగ్గు పాలు చేసుకుంటున్నారని ఆవేదనవ్యక్తంచేశారుఇకనైనాఅధికారులు చిన్నజగ్గంపేటలో అక్రమ నాటు సారా అమ్మకాలనునిరోధించిఅక్కడ ప్రజలను నాటుసారాభూతంనుండి కాపాడాలని ప్రజలుఅధికారులను వేడుకుం టున్నారు...

## చైర్మన్ రేసులో గుండ్ర సుబ్బన్న



గొల్లప్రోలు ఏప్రిల్ 24 మనం న్యూస్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా స్థానిక ఎన్నికలుసమయం దగ్గర పడటంతోపట్టణగ్రామీణప్రాంతాలలో రాజకీయాలపైఆసక్తి కలిగిన కొంతమంది యువ నాయకులు స్థానిక ఎన్నికల రాజకీయాలపై ఆసక్తి కనపరుస్తున్నారు ఆంధ్రప్రదేశ్లో కూటమిప్రభుత్వం కొలువుతీరిన జనసేన టిడిపి బిజెపి వైసిపి పార్టీల నుండి ఆశావహులు సంఖ్య గణనీయంగా పెరిగిందిఅనే చెప్పాలిమరి. వివరాల్లోకి వెళితే పిఠాపురంనియోజకవర్గం లో రాజకీయ పరిణామాలు రోజురోజుకు మారుతున్నాయి ఇప్పటికే పిఠాపురంలో టిడిపి జనసేన మధ్య ఆదిపత్యంపోరు ఏ స్థాయికి చేరుకుందో అందరికీ తెలిసినదే ఇక్కడే వీడని చిక్కుముడి, నియోజకవర్గంలో పిఠాపురం మున్సిపాలిటీ అలాగే గొల్లప్రోలు నగర పంచాయతీ చైర్మన్ రేసులో జనసేన టిడిపి బిజెపి నేతలు చైర్మన్ పోటీలో నిలిచేందుకుఉరులుఊగుతున్నారు టిడిపి పార్టీ తరఫున ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు జనసేన పార్టీ నుండి బస్సా దుర్గాప్రసాద్ మాధురి విద్యాలయాల అధినేత కడారి తమ్మయ్య నాయుడు అన్ని వర్గాలకి సుపరిచితుడు తోట వీరబాబు. కాపు సామాజిక వర్గం నుండి పోటీకి ఆసక్తి చూపుతుంటే మరో వర్గం నుండి దళిత సామాజిక వర్గం నుండి కూడా చైర్మన్ రేసులో ఆసక్తికరపరుస్తున్నారుటిడిపినుండి లింగం రాజు వైసీపీ నుండి ఇరుగుల్లా యేసు అలాగే వైసిపి పార్టీ నుండి బీసీ సామాజిక వర్గం చెందిన మాజీ జెడ్పిటిసి అంజూరిరాంబాబుతెడ్లపూ చిన్న అలాంటి రాజకీయ ప్రముఖులు గొల్లప్రోలు నగర పంచాయతీ చైర్మన్ పోటీకి ఆసక్తి చూపుతూ ఇప్పటి నుండే ప్రధాన రాజకీయ పార్టీల నాయకులతో కసరత్తులు జరుగుతున్నట్లు ప్రాథమిక సమాచారం వివరాల్లోకి వెళితే టిడిపి జనసేన బిజెపి మధ్య పొత్తు ధర్మంలో భాగంగా పిఠాపురం మున్సిపాలిటీ జనసేనకు కేటాయిస్తే గొల్లప్రోలు నగర పంచయతీ టిడిపికి కేటాయిస్తారన్నఆసక్తి టిడిపిపార్టీ శ్రేణులులో కనపడినప్పటికీ ఇరు వర్గాల మధ్య సయోధ్య కుదురుతుందాఅన్న సందేహం ప్రజలను గందరగోళంలోకి నెట్టేస్తుంది. గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి జనసేన మధ్య ఎడమొఖం కుడుమొఖం లా వ్యవహరించారురానున్నస్థానిక ఎన్నికల్లో సమరంలో కలిసిపనిచేసే పరిస్థితులు కనిపించడంలేదు. కానీ పిఠాపురం నియోజకవర్గం లో కూటమి ప్రభుత్వం అభివృద్ధిలో భాగంగా అన్ని సామాజిక వర్గాల ప్రజలు జనసేన పార్టీ వైపు ఆసక్తికరపరుస్తున్నారు ఇవ్వండి తాజా రాజకీయాలు సమాచారం మనం జాతీయ తెలుగు దినపత్రిక కథనం.

## ఇంటర్ జిల్లా మొదటి ర్యాంకు విద్యార్థినికి సన్మానం




గొల్లప్రోలు ఏప్రిల్ 24 మనం న్యూస్ ఇంటర్మీడియట్ ఫలితాలలో కాకినాడ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థినిని డాక్టర్ మలిరెడ్డి వెంకట్రాజు హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ రెడ్ల శేషగిరిరావు ఘనంగా సన్మానించారు. గొల్లప్రోలు లోని గాంధీ నగర్ లో గల స్వామి వివేకానంద జ్ఞాన మందిరంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని జ్యోతుల సాయి ప్రియ ఇంటర్మీడియట్ లో 983 మార్కులు సాధించినందుకు శేషగిరిరావు సాలువా కప్పి ఘనంగా సత్కరించారు. 5 వేల రూపాయల నగదును బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ యోగా గురువు డాక్టర్ జ్యోతుల నాగేశ్వరరావు, స్వచ్ఛ గొల్లప్రోలు కన్వీనర్ కొశిరెడ్డి రాజా, కొమ్ము సత్యనారాయణ, చోడపు నీడి పుల్లపరాజు, కర్రి కొండలరావు, మలిరెడ్డి నారాయణరావు పెదిరెడ్ల వెంకట రాజు, చేదులూరి సత్యనారాయణ, మలిరెడ్డి సత్యనారాయణ, బోడకుర్తి మహేష్, కీర్తి ఆదినారాయణ, గుదే నాగు, బి వెంకటరమణ,కంకటాల వాసు, దర్శిపూడి విశ్వేశ్వర రావు, మైనం రాజశేఖర్, భారతాల శేషారావు, విద్యార్థిని తల్లిదండ్రులు జ్యోతుల సత్తిబాబు, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## గొల్లప్రోలు ప్రజలకు తీరని మంచినీటి కష్టాలు రంగు మారిన నీళ్ళు అందిస్తున్న నగర పంచాయతీ అధికారులు



గొల్లప్రోలు ఏప్రిల్ 24 మనం న్యూస్. మనిషి ఒకటి తలపెడితే దైవం వేరొకటితలపెట్టిన సందంగా గొల్లప్రో లు ప్రజల దుస్థితి తలెత్తింది దశాబ్దాల నుండి తీరని సురక్షిత మంచి నీటి కల కలగానే మిగిలిపోయింది అని సామాన్య మధ్య తరగతి ప్రజలుఆరోపిస్తున్నారు జమీందారు లు, ధనవంతులు గొల్లప్రోలు మార్కండేయ పురం అమెరికా ఆక్వా వాటర్ ప్లాంట్ నుండి 20 .లీటర్ల సురక్షిత మంచినీటి .టిన్ను14, రూపాయలకు కొనుగోలు చేస్తుంటే సామాన్య మధ్య తరగతి ప్రజలు అమెరికన్ ఆక్వా సురక్షిత మంచి నీటిని కొనుగోలు చేసే సోమతలేక గొల్లప్రోలు నగర పంచాయతీ రాయవరం రోడ్డులో సురక్షిత మంచినీటి పథకం కుళాయిలుద్వారాప్రజలకువిడుదల చేస్తున్న మంచినీరు పచ్చగా రంగు మారి దుర్గంధం వెదజల్లుతూ ఉన్న నీటిని ఉపయోగించుకోక తప్పడం లేదని గొల్లప్రోలు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గొల్లప్రోలు నగర పంచాయతీలో తవ్వేకొలది కొంపలు కుంపలుగా అవినీతి అవకతవక మరకలు వినిపిస్తున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు 2024 అసెంబ్లీ ఎన్నికలలో పిఠాపురం శాసనసభ్యుడిగా ఘన విజయం సాధించిన ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ గొల్లప్రోలు ప్రజల త్రాగునీటి కష్టాలు తొలగిపోతాయని ఆశించిన ప్రజలకు మరిన్ని మంచినీటి కష్టాలు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికే గొల్లప్రోలు ప్రజలకు రంగు మారిన నీళ్ళు వినియోగించడం పై సామాన్య మధ్యతరగతి ప్రజలువివిధఅనారోగ్యాలకు గురవుతున్నా మని అన్నారు దీనిపై డిప్యూటీ సీఎం పిఠాపురం శాసనసభ్యుడు పవన్ కళ్యాణ్ గొల్లప్రోలు ప్రజలు తాగునీటి కష్టాలు తీర్చేలా నిర్దిష్టమైన ప్రణాళికలు అమలుపరిచి పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలో బోరు బావులు ద్వారా లేక గత వైసిపి ప్రభుత్వం లో ఏలేరు ప్రాజెక్టుక్టు నుండి పైప్లైన్ ద్వారా పిఠాపురం నియోజకవర్గానికి సురక్షిత త్రాగునీరుపండించేవిధంగాకూటమి ప్రభుత్వ నిలిచిపోయిన ప్రణాళికలను అమలుపరిచి సురక్షిత మంచినీరు గొల్లప్రోలు పిఠాపురం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం ఈ ప్రాజెక్టు ద్వారా అందివ్వాలని ఎన్డీఏ ప్రభుత్వాన్ని కోరారు

## కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ జనసేన పార్టీ నిరసన దీక్ష







రావులపాలెం ఏప్రిల్ 24 మనం న్యూస్. కాశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ అధ్యక్షులు బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం రావులపాలెంలో నిరసన దీక్షలు చేపట్టారు. జనసేన పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మూడు రోజులపాటు చేపట్టిన నిరసనలలో భాగంగా రావులపాలెంలో కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ నిరసన దీక్షలు చేపట్టారు. ముందుగా ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి సంతాపం తెలియజేసి మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుల కుటుంబాలకు ఎన్డీయే ప్రభుత్వం అండగా ఉంటుందని బండారు శ్రీనివాస్ తెలిపారు. దాడిలో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరారు. దాడి చేసిన వారిని గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నేత బండారు సంజీవ్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట రావులపాలెం ఆత్రేయపురం ఆలమూరు మండలాలకు చెందిన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ భరత్ ను విమర్శించే స్థాయి ఎమ్మెల్యే వాసు కు లేదు

- రాజకీయాలలో వ్యక్తిగత విమర్శలు తగదు
- భరత్ హయాంలో మంజూరైన అభివృద్ధి పనులకు టిడిపి నాయకులు శంకుస్థాపనలు
- టిడిపి నాయకులు యుద్ధానికి సిద్ధమైతే మేము సిద్ధమే
- టిడిపి నాయకులకు సవాల్ విసిరిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు




రాజమహేంద్రవరం, మనం న్యూస్, ఏప్రిల్ 24 :ఏడు నియోజకవర్గాలకు ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ను విమర్శించే స్థాయి ఒకే ఒక నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కు లేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజమహేంద్రవరం సిటీ మున్సిపల్ వింగ్ అధ్యక్షులు మజ్జి అప్పారావు పేర్కొన్నారు. గురువారం రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాజమండ్రి అభివృద్ధి చెందిందంటే భరత్ చేసిన అభివృద్ధి మాత్రమేనని వివరించారు. రూ 125 కోట్లు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో మాట్లాడి మంజూరు చేయించి దశలవారీగా అభివృద్ధి పనులు చేశారని అన్నారు.రోడ్డు డివైడర్ల మధ్యన గ్రీనరీ, క్వారీ మార్కెట్ వద్ద అంబేద్కర్ విగ్రహం, వై జంక్షన్ నుంచి లాలా చెరువు వరకు రోడ్డు సుందరీ కరణ, ఈట్ స్ట్రీట్, హ్యాపీ స్ట్రీట్, విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేందుకు పూలే, అంబేద్కర్ భవనం నిర్మాణం చేపట్టారని అన్నారు. మోరంపూడి ఫ్లైఓవర్ బ్రిడ్జి తదితర అభివృద్ధి పనులు చేశారని పేర్కొన్నారు. యాదవులకు, రజకులకు, పద్మశాలీలకు కమ్యునిటీ భవనాలు నిర్మించారని అన్నారు. గోదావరి బండ్ అభివృద్ధికి రూ 22 కోట్లు తో ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రారంభోత్సవాలు చేస్తే టిడిపి నాయకులు అధికారంలోకి వచ్చి చెల్లికి జరగాలి మళ్ళీ మళ్ళీ పెళ్లి అన్న చందంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, ప్రారంభోత్సవాలు చేసిన పనులకు తిరిగి శంకుస్థాపనలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పార్లమెంట్లో చీఫ్ విప్‌గా పనిచేసిన వ్యక్తి మార్గాని భరత్ రామ్ ను విమర్శించే అర్హత ఎమ్మెల్యే వాసుకే లేదని, అలాంటిది ఆవారాగాళ్లయిన టిడిపి చోటామోటా నాయకులు ఎలా విమర్శిస్తారని ప్రశ్నించారు. ప్రస్తుతం టిడిపిలో ఉన్న నాయకుడు యిన్నమూరి దీపు కు రాజకీయ భిక్ష పెట్టింది భరత్ రామ్ అని అన్నారు. అతని కుటుంబ కలహాలు పరిష్కరించి, పార్టీలో ఉన్నత స్థానం కల్పిస్తే అది మరిచి విమర్శించే స్థాయికి అతను రావడం దురదృష్టకరమని అన్నారు. రాజకీయాలు శాశ్వతం కాదని ఈరోజు మీరు అధికారంలో ఉండవచ్చు, రేపు మేము అధికారం ఉండవచ్చు అయితే రాజకీయాలలో గౌరవం ఇచ్చిపుచ్చుకోవాలని హితవుపలికారు. యూత్ వింగ్ అధ్యక్షులు బిల్డర్ చిన్న మాట్లాడుతూ మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ 5 సార్లు ప్రభుత్వాసుపత్రికి సందర్శించారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు విమర్శిస్తున్నారని అయితే గతంలో 5 సంవత్సరాలు రాజమండ్రి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సతీమణి ఆదిరెడ్డి భవాని గారు ఎన్నిసార్లు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారో చెప్పాలని కోరారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చుట్టూ ఉన్న నాయకులు ఇసుక మాఫియా, మద్యం మాఫియా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే భజన పరులు అని విమర్శించారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ప్రతి పనికి ఒక రేటు తీసుకుంటారని అన్నారు. అంగన్వాడి, తదితర ఉద్యోగాలకు రూ 3 నుంచి రూ 5 లక్షలు వసూలు చేశారని తెలిపారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అబద్ధాల వాసు కాదని యాక్టింగ్ ఎమ్మెల్యే అని అన్నారు. రాజకీయాలలో వ్యక్తిగత దూషణలు తగదని అన్నారు. టిడిపి నాయకులు యుద్ధానికి సిద్ధమైతే మేము కూడా సిద్ధమేనని సవాల్ విసిరారు. యిన్నమూరి దీపు తనతో కార్పొరేటర్ గా పోటీ చేయాలని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ను కార్పొరేటర్ గా పోటీ చేయడానికి రమ్మని సవాల్ చేయడం తగదని అన్నారు. మాజీ ఎంపీ స్థాయి ఎక్కడ, యిన్నమూరి దీపుస్థాయి ఎక్కడ అని ప్రశ్నించారు. కావాలంటే బిల్డర్ చిన్న తో పోటీకి రావాలని సవాల్ విసిరారు. తాను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ను నమ్ముకోవడం వల్లే చైన్స్ స్నాచింగ్ కేసులో ఇరుక్కున్నానని అన్నారు. తాను ఎవరు వద్ద ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని, ఎమ్మెల్యే వాసు వలె పరుల రక్తం పిండి వారు ఇళ్ళు స్వాధీనం చేసుకొని అన్యాయంగా సంపాదించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాటం రజనీకాంత్,వివర్స్ విభాగం అధ్యక్షులు నందం స్వామి, ఎస్సీ సెల్ నాయకులు తిరగటి దుర్గ , బూత్ కమిటీ అధ్యక్షులు గణేష్, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు రేవుల నాని, కొమ్మోజు దుర్గారావు, రోకం త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు.

## పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ జనసేన ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించాలని శ్రేణులకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు.**

**జగదాంబ సెంటర్లో జనసైనికుల కొవ్వొతుల ర్యాలీలో పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.**



జీలుగుమిల్లి,ఏప్రిల్ 24(మనం న్యూస్):కాశ్మీర్ లోని పహల్గామ్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది భారత పౌరులు మృతిచెందిన దుర్ఘటనను ఖండిస్తూ మండల కేంద్రంలోని జగదాంబ సెంటర్లో బుధవారం రాత్రి జనసేన ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జనసైనికులతో కలిసి కొవ్వొతుల ర్యాలీ నిర్వహించి మృతిచెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని నివాలర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న భారతదేశంలో చిచ్చుపెడుతూ ఉగ్రవాదులు కాశ్మీర్ లోని పహల్గామ్ లో పర్యాటకులపై దాడిచేయడం హేయమైన చర్య అని అన్నారు. ఈ ఉగ్రదాడిలో మృతిచెందిన 26 మంది కుటుంబాలకు జనసేన పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నామని ఆయన అన్నారు. ఈ దాడి ఘటన తెలిసిన వెంటనే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పందించి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి మరణించిన కుటుంబాలకు తామంతా అండగా నిలుస్తామని భరోసా ఇవ్వాలని జనసేన శ్రేణులకు పిలుపునిచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో దేశం మొత్తం ఏకతాటిపై నిలిచి ఉగ్రవాదులకు వ్యతిరేఖంగా పోరాడాలని తెలిపారు. ఉగ్రదాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, మరలా ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉగ్రవాదులను మట్టుబెట్టేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్,జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము,చిర్రి శ్రీను,కోలా మధు,కక్కిరాల రాము,తమ్మన సాంబ,కోరుకొండ సూరిబాబు,కొట్టే శాంతకుమార్, నారగాని నరేంద్ర,పాలోజి దుర్గాప్రసాద్,కక్కిరాల మురళి,చామన శేఖర్,నేలటూరి సత్యం,ఆటో యూనియన్ సభ్యులు,వర్తకసంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునఃప్రారంభించాలి

– సిఐటియు






మైలవరం ఏప్రిల్ 24 మనం న్యూస్:భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా స్థానిక పంచాయతీ కూడలిలో సిఐటియు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు గత వైసిపి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని, కూటమి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ బోర్డు వెంటనే పునః ప్రారంభిస్తామని భవన నిర్మాణ కార్మికులకు న్యాయం చేస్తామని ఎన్నికల హామీ ఇచ్చిన ప్రభుత్వం 11 నెల గడుస్తున్న నేటికీ భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయడం లేదని , కార్మికుల దినోత్సవం మేడే రోజు సంక్షేమ బోర్డును పునః ప్రారంభించి, లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులకు న్యాయం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక యూనియన్ (సిఐటియు) ప్రెసిడెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, మెమో నెంబర్ 1214 రద్దు చేసి బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డును పునఃప్రారంభించాలని గతంలో స్కూటీని ఆమోదించిన క్లైమ్ లను వెంటనే నిధులు చెల్లించాలని, కార్మికుల సంక్షేమ పథకాలు అమలు కోసం వసూలు చేసిన సెస్ నిధులను కార్మికుల సంక్షేమానికి మాత్రమే ఖర్చు చేయాలని, వివిధ సందర్భాల్లో గత ప్రభుత్వాలు అక్రమంగా వాడుకున్న వెల్ఫేర్ బోర్డు నిధులను తక్షణమే తిరిగి బోర్డు కు చెల్లించాలని, భవన నిర్మాణ కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, అర్హులైన భవన నిర్మాణ కార్మికులకు గృహ నిర్మాణాలకు వెల్ఫేర్ బోర్డు ద్వారా సబ్సిడీతో కూడిన లోన్లు మంజూరు చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు ఉచిత వైద్యం, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్లు ఇవ్వాలని కార్మికులు పని కోసం వేచి ఉండే అడ్డాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, సిమెంట్, స్టీల్ తదిత నిర్మాణం మెటీరియల్ పై జిఎస్టి తగ్గించాలని డిమాండ్ చేశారు. శ్రీనివాసరావు, డి.వెంకటేశ్వరరావు, ఎం.దుర్గారావు, బి.కోటేశ్వరరావు, జి.వీర్రాజు, వేముల.శ్రీనివాసరావు, ధరణికోట.శ్రీను, నాగ, గోపి, కిషోర్. మస్తాన్, భాష, పండు, అబ్దుల్ గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

మనం

శుక్రవారం 25 - 04 - 2025

## ఆర్ట్స్ కళాశాలకు దక్కిన అరుదైన గౌరవం




రాజమహేంద్రవరం, మనం న్యూస్, ఏప్రిల్ 24 :ఏప్రిల్ 24, 2025న జరిగిన ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవం సందర్భంగా ఐపి"మరియు సంగీతం – ఫీల్ ది బీట్ ఆఫ్ ఏపీ' విభాగంలో ప్రతిష్టాత్మకమైన ఏపీ ఎస్ సి హెచ్ ఈ రాష్ట్ర స్థాయి అవార్డును రాజమండ్రిలోని ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి) దక్కించుకుందని కళాశాల ప్రధానచార్యులు డాక్టర్ రామచంద్ర పేర్కొన్నారు. స్వల్పకాలిక ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ కింద కళాశాలలోని ప్రతిభావంతులైన విద్యార్థులు రూపొందించిన అత్యుత్తమ కళాశాల ఆడియో–విజువల్ ప్రదర్శనకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేశారు. ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవాన్ని జరుపుకోవడానికి, విద్యా సంస్థలలో సృజనాత్మకత, ఆవిష్కరణ మరియు మేధో సంపత్తి అవగాహనను ప్రోత్సహించడానికి 24.04.2025న అవార్డు ప్రదానోత్సవాన్ని నిర్వహించారు. ఈ సంవత్సరం థీమ్, ఐ పి మరియు సంగీతం – ఫీల్ ది బీట్ ఆఫ్ ఏఎ విద్యార్థులు భావనాత్మకంగా, కళాశాల చరిత్ర, విద్యా నైపుణ్యం, సాంస్కృతిక వైవిధ్యం మరియు ఆవిష్కరణల పట్ల నిబద్ధత ప్రతిబింభించేలా,సాంకేతిక నైపుణ్యంతో కూడిన ఏవి ప్రదర్శన జ్యూరీని ఆకట్టుకుంది.కళాశాల ప్రధానచార్యులు డాక్టర్ రామచంద్ర ఆర్.కె. కళాశాల తరపున, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఏపీ ఎస్ సి హెచ్ ఈ ) వైస్–చైర్మన్ ప్రొఫెసర్ రామ్మోహన్ రావు మరియు గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వైస్–ఛాన్సలర్ ప్రొఫెసర్ గంగాధర్ నుండి అవార్డును అందుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రముఖులు, విద్యావేత్తలు మరియు విద్యార్థి ప్రతినిధులు హాజరైన వేడుకలో డాక్టర్ రామచంద్ర ఆర్.కె. తన ప్రసంగంలో, విద్యార్థి బృందం, అధ్యాపక మార్గదర్శకులు మరియు సంస్థ యాజమాన్యం వారి సమిష్టి కృషికి కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. " ఈ అవార్డు మా విద్యార్థుల సృజనాత్మకత మరియు సామర్థ్యానికి నిదర్శనం, విద్యాపరమైన జ్ఞానాసముపార్జనతో పాటు ఆవిష్కరణ, సృజనాత్మకత మరియు కళాత్మక వ్యక్తీకరణను పెంపొందించడంలో మా నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది" అని అన్నారు.విద్యార్థులు వారి మేధో మరియు కళాత్మక సామర్థ్యాలను అన్వేషించడానికి ప్రోత్సహించే వేదికలను అందించడంలో ఏపీ ఎస్ సి హెచ్ ఈ మరియు కళాశాల ఉన్నత విద్యాశాఖ విభాగం పాత్ర గణనీయమైనదని పేర్కొన్నారు.

## ఏ శుభకార్యానికైనా సాయిబాబా కచేరి తప్పనిసరి

**– సాయిబాబా సంతాప సభలో పాల్గొన్న రౌతు**



రాజమహేంద్రవరం, మనం న్యూస్, ఏప్రియల్ 24 :ఏ శుభకార్యానికైనా నాద స్వర విద్వాన్ నాదస్వరం కళాకారులు స్వర్గీయ పెద్దేహేపు సాయిబాబా కచేరి తప్పనిసరి అని మాజీ ఎమ్మెల్యే మరియు మాజీ రోడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు పేర్కొన్నారు.నాద స్వర విద్వాన్ నాదస్వరం కళాకారులు స్వర్గీయ పెద్దేహేపు సాయిబాబా సంతాప సభ నేడు స్థానిక రజక కమ్యూనిటీ హాల్ నందు జరిగినది. ఈ సంతాప సభలో రౌతు సూర్య ప్రకాశరావు పాల్గొని సాయిబాబా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ శుభకార్యం జరిగిన సాయిబాబా కచేరినే పెడతారని ఈయనకు సంగీత కళారత్న , నాదస్వర విద్యారత్న బిరుదులు కలవని అంతేకాకుండా ఆల్ ఇండియా రేడియో లో కూడా ఎన్నోసార్లు నాదస్వర కచేరీలు చేసేవారని ఇలాంటి ఉన్నత కళాకారులు కు పుట్టినిల్లులా మన నగరం ఎంతో ఖ్యాతి పొందిందని రౌతు అన్నారు. ఈ కార్యక్రమం లో నాయి బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు అందనాపల్లి సత్యనారాయణ , పైడిరాజు, కుమార్రాజు తదితరులు ఉన్నారు.

## పెంచిన ఇంటి పన్నును వెంటనే తగ్గించాలి

**–డిసిసి అధ్యక్షులు డాక్టర్ టీకే విశ్వేశ్వర రెడ్డి**




రాజమహేంద్రవరం, మనం న్యూస్, ఏప్రిల్ 24 :రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం 15 శాతం మేరకు పెంచిన ఇంటి, ఆస్తి పన్నులను తగ్గించే వరకు కాంగ్రెస్ పార్టీ ఆందోళన చేస్తుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి హెచ్చరించారు. సంపద సృష్టిస్తానని ప్రగల్భాలు పలికిన కూటమి ప్రభుత్వం ప్రజలమీద పెనుభారం మోపుతున్నారని, ఎన్నడూలేని విధంగా ఇంటి పన్ను 15 శాతం పెంచడం దారుణమని ధ్వజమెత్తారు. ఎప్పటిలాగే ప్రతీ సంవత్సరం 5 శాతం మాత్రమే ఇంటిపన్ను పెంచాలని డిమాండ్ చేసారు. గురువారం రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ అధిష్టానం పిలుపు మేరకు డిసిసి అధ్యక్షులు టీకే విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో థాలి బజావో పేరుతో కాంగ్రెస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే ఇంటిపన్నులు 15 శాతం పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఇప్పటికీ జగన్ ప్రభుత్వంలో ఇచ్చిన జిఓలు అమలు చేస్తున్నారని, దీనితో ప్రజలపై భారం మోపుతున్నారని ఆరోపించారు. బ్రిటిష్ పాలనలో శిస్తులు కట్టలేక పొలాలనే వదులుకున్న దాఖలాలు అనేకం ఉన్నాయని, ఇంటి పన్ను కూడా 15 పన్ను పెంచినట్లయితే సొంత ఇళ్లను వదిలిపెట్టి పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి హాయంలో ఐదేళ్లలో 33 వేల కోట్లు కరెంటు చార్జీలు వసూలు చేస్తూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తరువాత ఇప్పటివరకు 17 వేల కోట్లు కరెంటు చార్జీల రూపంలో వసూలు చేసారని ధ్వజమెత్తారు. కరెంటు బిల్లులు అత్యధికంగా వస్తున్నా ప్రజలు పట్టించుకోకుండా కట్టేస్తున్నారని పేర్కొన్నారు. స్థలాల మార్కెట్ విలువను కూడా సబ్ రిజిస్ట్రార్ విలువ కంటే పెంచి కూటమి ప్రభుత్వం దోపిడికీ పాల్పడుతోందని ఆరోపించారు. ఏడాదికి 5 శాతం మాత్రం ఇంటి పన్ను, ఆస్తి పన్ను వసూలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. స్మార్ట్ మీటర్ల పేరుతో పలు స్కామ్‌లలో సూత్రధారిగా ఉన్న అదానీని ఎలా ప్రోత్సహిస్తున్నారని నిలదీసారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెత్త పై పన్ను వేసి ముఖ్యమంత్రి పదవి పోగొట్టుకొని ఇంటికి వెళ్లారని మీరు కూడా పెంచిన ఇంటి పన్నును తగ్గించకపోతే ప్రజలు మిమ్మల్ని కూడా ముఖ్య మంత్రి పదవి నుండి దించివేసి ఇంటికి పంపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్, రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ డాక్టర్ వడయార్, జిల్లా మహిళాధ్యక్షురాలు మోతా శారద, నగర అధ్యక్షుడు అబ్దుల్లా షరీఫ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెజవాడ రంగారావు, వై శ్రీనివాస్, మేడవరపు భద్రం దొర, దేవత సుధాకర్, తాడాల కొండ్రాజు, బిల్డర్ బాబీ, వై.శ్రీనివాస్, శాక పుల్లారావు, ఎండి షహేన్ షా, దెయ్యాల రాజు , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పదవతరగతి పరీక్షా ఫలితాలలో సత్తా చాటిన శ్రీ చైతన్య పాఠశాల




మైలవరం ఏప్రిల్ 24 మనం న్యూస్:పదో తరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక శ్రీ చైతన్య విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించి సత్తాను చాటారు . వి. వార్షిత్ 597/600, వి. అభినవ్ 590/600 మార్కులను సాధించినట్లుగా పాఠశాల ప్రిన్సిపల్ రత్నదుర్గ తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షలలో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారని అన్నారు. గత ఏడాది లాగానే ఈ ఏడాది కూడా తమ విద్యార్థులు మండల స్థాయిలో 597 మార్కులతో ప్రధమంగా నిలిచారని తెలిపారు. ఇంతటి ఘనవిజయానికి కారణమైనటువంటి ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఏ.జి.ఎం, ఆర్ ఐ విద్యార్థులను అభినందిస్తూ క్రమశిక్షణతో కూడిన విద్య తోనే ఇటువంటి ఫలితాలు శ్రీ చైతన్య కి మాత్రమే సాధ్యమని పేర్కొన్నారు. ఇంతటి ఘన విజయానికి కారణమైనవిద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందించారు. ఆలోచనలకు అనుగుణంగా ముమ్ముందు రాబోవు కాలంలో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మరింత కృషి చేస్తామని స్పష్టం చేశారు.

## పారాచ్యూట్ లీడర్ మార్గాని భరత్

**– ప్రతిపక్షంగా ప్రజలకు ఉపయోగపడే సలహాలు ఇవ్వాలి**

**– భరత్ పై ఫైర్ అయిన టీడీపీ నాయకులు మజ్జి రాంబాబు, యిన్నమూరి దీపు, తవ్వా రాజా**




రాజమహేంద్రవరం, మనం న్యూస్, ఏప్రిల్ 24 :పారాచ్యూట్ లీడర్ మార్గాని భరత్ గల్లీ స్థాయి లీడరుకన్నా దిగజారి విమర్శలు చేస్తున్నాడని టీడీపీ నాయకులు ధ్వజమెత్తారు. ఒకప్పుడు భరత్ గల్లీకి ఎక్కువ ఢిల్లీకి తక్కువ అనుకునేవారని ఇప్పుడు అంతకన్నా దిగజారిఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుపై అవాకులు చవాకులు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. ప్రెస్ క్లబ్ లో గురువారం టీడీపీ పార్లమెంటు కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తవ్వా రాజా, 23వ డివిజన్ ఇన్చార్జి ఇన్నమూరి దీపు మీడియాతో మాట్లాడారు. మజ్జి రాంబాబు మాట్లాడుతూ భరత్ మీట్ పెడితే రాజమండ్రి దిగబడ్డాడని ప్రజలు తెలుసుకోవాలని. భరత్ నువ్వు గల్లీకి ఎక్కువ ఢిల్లీకి తక్కుఅని భావించిన జగన్ మొన్నటి ఎన్నికల్లో నిన్ను రాజమండ్రి సిటీకి పరిమితం చేస్తే ఇక్కడా చతికిలపడ్డావని ఎద్దేవా చేశారు. నీ స్థాయికి స్థానిక రాజకీయాలు మాట్లాడడం మానేసి నువ్వో స్టేట్ లీడర్ వని నీకు నువ్వే ఊహించేసుకుని రాజమండ్రి సమస్యలు చెప్పకుండా ఎక్కడెక్కడి విషయాలు మాట్లాడతావెందుకు? అని నిలదీశారు. అంజలి తలిదండ్రులను జగన్ వద్దకు తీసుకు వెళ్ళి ఏం ఉద్ధరించావు? జగన్ నుంచి వారికి ఏమైనా ఆర్థిక సాయం చేయించావా అని ప్రశ్నించారు. పోనీ నువ్వేమైనా వారికి ఆర్థిక సహాయం చేశావా, అండగా ఉన్నావా, లేదు. మరి నువ్వు ఊడబొడిచింది ఏముందన్నారు. మా కూటమి నాయకులు అంజలి కుటుంబానికి రూ.20 లక్షల వరకు ఆర్థిక సాయం చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు దీక్ష విరమించి మాల తీశాక భవాని చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ.2 లక్షలు సహాయం అందచేస్తారని ఆయన చెప్పారు. యిన్నమూరి దీపు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పినట్టు కొదమ సింహం సినిమాలో సుడిగాలి క్యారెక్టర్ (మోహన్ బాబు)వస్తే ఆ వాసన భరించలేక జనం ముక్కు మూసుకుని దూరంగా పారిపోతుంటారని అన్నారు. రాజమండ్రిలో ఆ సుడిగాలి క్యారెక్టర్ ను భరత్ పోషిస్తున్నాడని ఎద్దేవా చేశారు. తవ్వా రాజా మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఎంపీగా భరత్ హయాంలో వర్తకులకు నిత్యం వేధింపులు, ఇబ్బందులే ఉండేవి. వ్యాపారులు ఏదో ఒక సమస్యతో సతమతం అయ్యేవారని .ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సహకారంతో వర్తక దర్బార్ నిర్వహించి వర్తకుల సమస్యలు పరిష్కారం చేస్తున్నామని,వారంతా ఎలాంటి ఇబ్బందులూ లేకుండా వ్యాపారాలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. మీడియా సమావేశంలో నాయకులు మరుకుర్తి రవి యాదవ్, పోలాకి పరమేష్, మళ్ల వెంకట రాజు, కరగాని వేణు, చెల్లుబోయిన సూర్య నారాయణ మూర్తి, సనపతి సత్తిబాబు, ఈతలపాటి రవి, కిలపర్తి నాగభూషణం, షేక్ బషీర్, ఆడారి లక్ష్మీ నారాయణ, శ్యామ్ పాల్గొన్నారు.

## వేదాద్రి నరసింహుని భూముల కవులు వేలం వాయిదా



జగ్గయ్యపేట ఏప్రిల్ 24 మనం న్యూస్ఎన్.టి.ఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, వేదాద్రి గ్రామములో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానముకు సర్వ సంపూర్ణ హక్కు భుక్తములు కలిగిన పల్నాడు జిల్లా, అచ్చంపేట మండలం, గింజుపల్లి గ్రామములోని భూములు '2' బిట్లుకు గాను మొత్తం య.10.94 సెంట్లుకు ది. గురువారం ఉదయం గింజుపల్లి గ్రామములోని శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయ ప్రాంగణము నందు పల్నాడు జిల్లా, అచ్చంపేట మండలం, అచ్చంపేట గ్రూప్ దేవస్థానముల కార్యనిర్వహణాధికారి శ్రీ కోటేశ్వరరావు పర్యవేక్షణలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు మరియు దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి ఇందిరాదత్తు తరుపునపి.రామ్ ప్రసాద్ సమక్షములో సీల్డ్ టెండరు–కం–బహిరంగ వేలం పాటలు నిర్వహించగా సదరు కౌలు భూములకు ధరావత్తు చెల్లించుటకు ఎవరు ముందుకు రాని కారణంగా కౌలు వేలము పాటలు వాయిదా వేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు.

## శివ పంచాయతన క్షేత్రంలో గర్భాలయ త్రిపీఠ స్థాపనకు ఆహ్వా నం



జగ్గయ్యపేట ఏప్రిల్ 24 మనం న్యూస్ జగ్గయ్యపేట పట్టణంలోని పాలేటి నది బొడ్డున గల శివ పంచాయతన కృష్ణశిల దేవాలయ నిర్మాణంలో భాగంగా గర్భాలయ త్రి పీఠ స్థాపన ముహూర్తానికి విచ్చేయవలసిందిగా బ్రహ్మశ్రీ చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రిని ఆలయ నిర్మాణ కమిటీ ప్రముఖులు కలసి ఆహ్వానించారు. పాలేటి ఒడ్డునగల శ్రీ పంచాయతన కృష్ణ శిల దేవాలయ నిర్మాణంలో భాగంగా గర్భాలయంలో గర్భాలయ మొదటి రాయి స్థాపనకుఈ నెల 26వ తేదీ శనివారం ఉదయం 10:39 నిమిషాలకు సుముహూర్తం నిర్ణయించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం ఎనిమిది గంటల నుండి 11 గంటల వరకు ప్రత్యేక పూజ హోమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాలలో పాల్గొనవలసిందిగా బ్రహ్మశ్రీ చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రిని కలసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మన్యం వారి పాలెం

## వైసిపి నుండి పలువురు కార్యకర్తలు టిడిపిలో చేరిక

**టిడిపి కండువాలతో సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.**



జగ్గంపేట ఏప్రిల్ 24: మనంన్యూస్. కాకినాడ జిల్లా జగ్గంపేట. స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో జగ్గంపేట మండలం మన్యం వారి పాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోట్రు రాముడు, మాజీ సర్పంచ్ పో ట్రు కృష్ణఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన దళిత కార్యకర్తలు ఇండిగపల్లి శ్రీరాములు, ఇండిగ పల్లి రాంబాబు, తాతపూడి రాజు, కలిదిండి శరత్ కుమార్, కలిదిండి నాగేష్, మోరంపూడి అప్పలరాజు, ఆరుగోళ్ళు సంపత్ రావు, ఆరు గొళ్ళు వెంకటేష్ విలుసూరి రాజు, విలుసూరి పెద్ద అప్పారావు, విలుసూరి చిన్న అప్పారావు, విలుసూరి ప్రసాదరావు, కొల్లు లోవరాజు, వీరితోపాటు బీసీ నాయకులు బొద్దు బైరాగి తదితర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 మంది కార్యకర్తలుజగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే నెహ్రూ టిడిపి కండువాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలు మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో నియోజకవర్గం ప్రగతి పదంలో నడిపిస్తున్నారని వారి నాయకత్వంలో పనిచేయడానికి ఈరోజు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని తెలియజేశారు. ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా ప్రజలకు అందిస్తున్న వారి నాయకత్వాన్ని బలపరుస్తూ పలువురు తెలుగుదేశం పార్టీలోకి ఆకర్షితులవడం శుభ పరిణామం అని పాత కొత్త కలయికలో పార్టీని బలోపేతం చేస్తూ గ్రామాల అభివృద్ధికి మరింత సహకారం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, ముందు ఎర్రబాబు, బొద్దు బుజ్జి, దేవర లోవ ప్రసాద్, మొగిలి రమణ, గాది పద్దరాజు, పోట్రూ వీర్రాజు, కొండ్రపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పినపళ్ల కు రాష్ట్ర ఉత్తమ పంచాయతీ అవార్డు

**అమరావతిలో అవార్డు అందుకున్న సర్పంచ్ సుభాష్.**




ఆలమూరు ఏప్రిల్ 24 మనం న్యూస్. ఆలమూరు మండలం పినపళ్ల గ్రామపంచాయతీకి రాష్ట్ర ఉత్తమ పంచాయతీ అవార్డు దక్కింది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కేటగిరిలకు సంబంధించి పలు పంచాయతీలకు ఈ అవార్డులను జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా అమరావతిలో గురువారం అందించారు. పేదరిక నిర్మూలన, జీవనోపాధి విభాగంలో పినపళ్లకు ఈ అవార్డు దక్కింది. పంచాయతీరాజ్ రూరల్, డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశి భూషణ కుమార్ , పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ ల చేతుల మీదుగా సర్పంచ్ సుభాష్ తో పాటు గ్రామ కార్యదర్శి షణ్ముఖ వీర్రాజు ఈ అవార్డును అందుకున్నారు. 2021 లో ప్రతిష్టాత్మంగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో జనసేన పార్టీ నుంచి సుభాష్ సర్పంచ్‌గా గెలుపొందారు. అప్పటి నుంచి పినపళ్ల గ్రామాభివృద్ధికి విశేష కృషిచేస్తూ వస్తున్నారు. ఇప్పటికే లక్షలాది రూపాయలతో గ్రామాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లారు. యువకుడైన సుభాష్ తనకున్న రాజకీయ పరిజ్ఞానంతో పాలకులు, ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ గ్రామాభివృద్ధికి తగిన నిధులు రాబట్ట గలుగుతున్నారు. గత రెండు ఏళ్లుగా ఈ గ్రామపంచాయతీ అభివృద్ధికి సంబంధించి పలు సర్వే బృందాలు ఆ గ్రామం వచ్చి పరిశీలించాయి. చివరకు అభివృద్ధితో పాటు ఆ గ్రామ పరిధిలో గల ఓఎన్‌జిసి, ఫ్యాక్టరీ ద్వారా జీవనోపాధి అవకాశాలు మెరుగు పడడంతో ఆ విభాగం నుంచి ఈ అవార్డు దక్కింది. ఈ అవార్డు రావడానికి సహకరించిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు, ఆలమూరు ఎంపీడీవో, ఇన్చార్జి డిఎల్పిఓ ఎ. రాజు, ఇతర అధికారులకు, ఓఎన్‌జిసి, ఫ్యాక్టరీ యాజమాన్యానికి, గ్రామస్తులకు సుభాష్ కృతజ్ఞతలు తెలిపారు.

## పహలగామ్ లో ఉగ్రవాదుల చర్యలకు నిరసన తెలిపిన ఎమ్మెల్యే బండారు

**పహలగామ్ లో ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య**

**ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా ఏరివేయాలి, బాధిత కుటుంబాలను ఆదుకోవాలి.**




కొత్తపేట ఏప్రిల్ 24 మనం న్యూస్. వాడపాలెం గ్రామంలో ఎమ్మెల్యే కార్యాలయం వద్ద జరిగిన నిరసన దీక్షలో ఎమ్మెల్యే బండారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో అసువులు బాసిన వారికి బాధాతప్త హృదయంతో నివాళులు అర్పిస్తున్నానని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉగ్రవాదులు దాడి అమానవీయం, హేయమైన చర్య అని ఈ దాడిని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సాహించే దేశాలపై ప్రపంచవ్యాప్తంగా కఠినమైన ఆంక్షలు విధించాలని డిమాండ్ చేశారు.

## పదోతరగతి పరీక్షల్లో ముదినేపల్లి విద్యార్థులు జయకేతనం



ముదినేపల్లి , ఏప్రిల్ 24 మనం న్యూస్ : పదోతరగతి పరీక్ష ఫలితాల్లో ముదినేపల్లి విద్యార్థులు జయకేతనం ఎగరవేశారు. మండలంలోని ఇండోసాక్సన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలకు చెందిన కాగిత దేవి వీర వెంకట శృతి 600 మార్కులకు గాను 590 మార్కులు , సహాయమాత ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని ముక్కు జాహ్నవి 590 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచారు. లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని 588 మార్కులతో ద్వితీయ స్థానం , ఎ లిటిల్ ఫ్లవర్ ది లీడర్ పెయ్యరు స్కూలు విద్యార్థిని యర్రంశెట్టి సాయి ప్రవని 587 మార్కులు సాధించి మండలంలో తృతీయ స్థానంలో నిలిచారు. ముదినేపల్లి జడ్పీ స్కూల్లో 59శాతం , పెదపాలపర్రు 67శాతం , గురజ 70శాతం , అల్లూరు 41శాతం , చిగురుకోట 60శాతం , వడాలి 67 శాతం , ప్రైవేటు పాఠశాలల్లో ఇండోసాక్సన్ 88శాతం , సహయమాత 98శాతం, ఎ లిటిల్ ఫ్లవర్ ది లీడర్ పెయ్యేరు 93శాతం , లిటిల్ ఫ్లవర్ స్కూలు 99 శాతం , ఎ లిటిల్ ఫ్లవర్ ద లీడర్ పెనుమల్లి బ్రాంచ్ 97శాతం , గౌతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ , ప్రగతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఓ నరేష్ కుమార్ తెలిపారు.

## పదవ తరగతి ఫలితాల్లో ర్యాలి జిల్లా పరిష్యత్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**ఆత్రేయపురం మండలంలో 89% ఉత్తీర్ణత.**

**పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచి మండలంలోనే 581 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిన రావి మౌనిక.**

**577 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిన పెండెం లలిత నాగేశ్వరి.**



ఆత్రేయపురం ఏప్రిల్ 24 మనం న్యూస్. రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన ర్యాలి గ్రామానికి చెందిన రావి మౌనిక. మొత్తం 600 మార్కులకు గాను 581 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. అదే పాఠశాల కు చెందిన పెండెం లలిత నాగేశ్వరి 577 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. తృతీయ స్థానం వాడపల్లి గ్రామానికి చెందిన సోమి జ్ఞాన సత్యశ్రీ 575 మార్కులు సాధించింది. మండలంలో మొత్తం 565 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు రాయగా 503 మంది పాస్ అయ్యారు. వీరిలో బాలికలదే పై చెయ్యిగా ఉంది. ప్రభుత్వ పాఠశాలలో చదువుకోంటూ ప్రైవేట్ స్కూల్లో చదివే విద్యార్థుల తో పోటీపడి మంచి మార్కులు సాధించిన ర్యాలి రామకృష్ణ జిల్లా పరిష్యత్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను మండల పరిష్యత్ అధ్యక్షురాలు కుండా అన్నపూర్ణ, జడ్పీటీసీ బోనం సాయిబాబా, మండల అభివృద్ధి అధికారి బి.కె.ఎస్.ఎస్.వి రామన్, మండల తహసీల్దార్ టి. రాజేశ్వరరావు, పలువురు నాయకులు, అధ్యాపకులు ఇంచార్జ్ హెచ్ ఏం కె వి వి సత్యనారాయణ, తదితర సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఆక్వా సాగు విరామం కోసం గ్రామాలలో అవగాహన సదస్సులు



పాలకొల్లు, ఏప్రిల్25,మనం ప్రతినిధి:ఆక్వా సాగు విరామం కోసం జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతుసంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు నేతృత్వంలో గ్రామాల వారీగా ఆక్వా సాగు విరామం కోసం ఆక్వా రైతులతో అవగాహన సదస్సులు నిర్వహించడం ప్రారంభించారు. రొయ్యలకు గిట్టుబాటు ధర కల్పించకపోవడం, మేత ధరలు తగ్గించక పో వడం, నాణ్యమైన రొయ్య విత్తనాలు సప్లై చేయకపోవడం తదితర కారణాలు వల్ల ఆక్వా సాగు విరామం తప్పదని రైతులకు ఈ సందర్భంగా గాంధీభవన్రాజు వివరించారు. ఈ ఏడాది జులై,ఆగస్టు,సెప్టెంబర్ నెలల్లో ఆక్వా సాగు విరామం కోసం రైతులంతా సిద్ధం కావాలని ఈ గాంధీ భగవాన్ రాజు సందర్భంగారైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మేడిది జాన్ దేవిడ్ రాజు, బోనం వెంకటరంగయ్య నాయుడు, ఆగర్రు, ఆగర్తి పాలెం, ఆక్వా సాగు రైతులు పాల్గొన్నారు.

## పశ్చిమ డీపీవో అరుణశ్రీ కి రాష్ట్రస్థాయిప్రతిభాపురస్కారాలు




భీమవరం, ఏప్రిల్ 25,మనం బ్యూరో :పశ్చిమ గోదావరి జిల్లా డీపీవో బిఅరుణశ్రీకిరాష్ట్రస్థాయిలోఅత్యుత్తమప్రతిభాపురస్కారాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ విభాగాల నందు 1.టాక్సస్ నాన్ టాక్సస్ కలెక్షన్ లోనూడోర్ టూ డోర్ కలెక్షన్ క్లీన్ విలేజ్ కెటగిరీ నందు రెండు అవార్డ్స్ లభించాయి.నేషనల్ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భముగా విజయవాడలో జరిగిన కార్యక్రమంలో పంచాయతీ రాజ్ గౌరవ మినిస్టర్ పవన్ కళ్యాణ్ చేతులు మీదుగా పశ్చిమ గోదావరి జిల్లా డీపీవో . బి . అరుణ శ్రీ రాష్ట్ర స్థాయిలో బెస్ట్ పర్ఫార్మెన్స్ కు గానూ పంచాయతీ వింగ్ నుండి 2 అవార్డులు అందుకోవడం జరిగినది .ఈ మేరకు వివరాలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ వింగ్ నందు 1.టాక్సస్ %ఒ% నాన్ టాక్సస్ కలెక్షన్ లోనూ మరియూ 2. డోర్ టూ డోర్ కలెక్షన్ క్లీన్ విలేజ్ కెటగిరీ నందు రెండు అవార్డ్స్ ను అందుకున్న కార్యక్రమం లో రాష్ట్ర స్వర్ణంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి రామ్,రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ , ప్రిన్సిపాల్ సెక్రటరీ శశి బుషన్ కుమార్ మరియు వివిధ డిపార్ట్మెంట్స్ రాష్ట్ర స్థాయి అధికారులు మరియు పాల్గొన్నట్లు తెలిపారు.

### మంత్రి రామానాయుడు కుమార్తె శ్రీజ పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం



పాలకొల్లు, ఏప్రిల్ 25,మనం ప్రతినిధి : మంత్రి రామానాయుడు కుమార్తె శ్రీజ పుట్టినరోజు సందర్భంగా గురువారం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలు, రోగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్కడ అందరి సమక్షంలో శ్రీజ కేక్ కట్ చేసి అందరికీ అందజేశారు. మంత్రి రామానాయుడు, సూర్య కుమారి దంపతులు శ్రీజ ను ఆశీర్వదించారు. పేదలకు స్వీటు, పలావ్, అన్ని రకాల కూరలతో భోజనాన్ని స్వయంగా వడ్డించారు. ఆస్పత్రి నర్సులకు శ్రీజ చేతుల మీదగా పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ పేదలకు ఆకలి తీర్చడంలోనే అసలైన సంతృప్తి కలుగుతుందని, అందుకనే ప్రతి ఏటా నా కుమార్తె, కుమారుడు పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

### పహల్గామ్ పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి కి నివాళులర్పించిన

**– టిడిపి శ్రేణులు.**





మైలవరం ఏప్రిల్ 24 మనం న్యూస్:పహల్గామ్ పర్యాటకుల పై జరిగిన ఉగ్రదాడిలో చనిపోయిన వారికి స్థానిక శాసన సభ్యుని కార్యాలయంలో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జమ్మూకశ్మీర్లోని పహల్గామ్లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి అమానుషమైన చర్యని , ఈ దారుణ మారణకాండను ఖండిస్తూ, చనిపోయిన కుటుంబాలకు భారతీయులందరూ అండగా ఉండాలన్నారు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని తక్షణమే గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ,నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత పాల్గొన్నారు.

## పెరికిగూడెంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం



మండవల్లి ఏప్రిల్ 24 మనం న్యూస్ మండవల్లి మండలం పెరికేగూడెం గ్రామంలో సర్పంచ్ పెరుమాళ్ళ పద్మ అధ్యక్షతన ప్రకృతి వ్యవసాయ మండల ఇంచార్జ్ నాగవిజయ ఆధ్వర్యంలో పి ఎం డి ఎస్ మరియు ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా యూనిట్ ఇంచార్జ్ గౌతమ్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ప్రకృతి వ్యవసాయం రానున్న రోజుల్లో మరింత ముందుకు వెళ్ళడానికి ప్రతి రైతు అవగాహన పెంచుకోవాలని సూచించారు. కషాయల తయారీ విధానం ఉపయోగాలను, పచ్చిరొట్ట పైర్లు పెంపకం గురించి వివరించడం జరిగింది.ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు వారి వ్యవసాయ అనుభవాలు తొటిరైతులతో చర్చించారు. వి ఏ ఏ గోపాల్ ఆర్ ఎస్ కె లో జీలుగతో పాటు నవధాన్యాలు విత్తనాలు అందుబాటులో ఉన్నాయి అన్నారు.సర్పంచ్ పద్మ, వైస్ సర్పంచ్ నాగబాబు,నీటిసంఘాల అధ్యక్షులు ఎలికే రాంబాబు ఉత్తమ రైతులు పెరుమాళ్ళ నాగరాజు, వరప్రసాద్,పాము వెంకయ్య , ఉడతా మద్ది రామయ్య లను సన్మానించడం జరిగినది. ఈకార్యక్రమంలో ఐ సి ఆర్ పి లు నాగవాణి, నళిని, రామారావు,జగన్, వీరాంజనేయులు, దుర్గారావు, రైతులు సత్యనారాయణరెడ్డి, తమ్మన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### పల్లం గ్రామంలో ఘర్షణ ,పలువురికి గాయాలు



కాట్రేనికోన ఏప్రిల్ 24 మనం న్యూస్ కాట్రేనికోన మండలంలోని అతి సమస్యాత్మక మత్స్యకార గ్రామం పల్లంలో ఇరు కుటుంబాల మధ్య తాగు నీటి కుళాయి ల దగ్గర రెండు కుటుంబాలు మధ్య ఘర్షణ జరిగిందని కాట్రేనికోన ఎస్ ఐ అవినాష్ తెలిపారు ఒకరిపై మరొకరు దాడిచేసుకోగా ఇరువురి కి గాయాలు. కుటుంబాల మధ్య కక్షల నేపథ్యంలో ఘర్షణ జరిగిందని, రాజకీయ పార్టీల ప్రమేయం లేదని పోలీసులు గుర్తించారు. గాయపడ్డ క్షతగాత్రులను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇరు కుటుంబాలు పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అవినాష్ తెలిపారు

# అట్టహాసంగా రామ్ కో సిమెంట్ వ్యవస్థాపకులు పి.ఎ.సి. రామసామి రాజా వారి 131వ జయంతివేడుకలు



- రామస్వామి రాజా వారి చిత్రపటంతో భారీ ఊరేగింపు
- ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను, వైసిపి నేత తన్నీరు నాగేశ్వరరావు

జగ్గయ్యపేట ఏప్రిల్ 24 మనం న్యూస్ రామ్ కో సిమెంట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు పి.ఎ.సి. రామస్వామి రాజా వారి 131వ జన్మదిన వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గురువారం ఉదయం వత్సవాయి మండలంమక్కపేటలోని శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత, రాంకో సిమెంట్స్ ప్రెసిడెంట్ ఆశిష్ కుమార్ శ్రీ వాస్తవ ర్యాలీని లాంచనంగా ప్రారంభించారు. కాగడాలతో ర్యాలీ ఏర్పాటు చేయబడింది. ప్రత్యేకంగా అలంకరించిన పూలరథంపై రాజావారి చిత్రపటాన్ని ఉంచి రాంకో సిమెంట్ ఉద్యోగులు ప్రముఖులు ర్యాలీలో ముందు కు కదిలారు.ఈ ఊరేగింపు చిల్లకల్లు ఓహెచ్ఓ కాలనీ మీదుగా జగ్గయ్యపేటలోని ప్రవేశించింది. పట్టణ వీధుల్లో ర్యాలీ సందర్భంగా రాంకో సిమెంట్స్ కార్మికులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. పట్టణ వీధుల కుండా సాగిన ర్యాలీ శ్రీ శివానంద ట్రస్ట్ వద్దకు చేరుకుంది. అక్కడ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య చేతుల మీదుగా 200 మంది పేద ప్రజలకు స్వీట్స్, భోజనం మరియు దుప్పట్ల పంపిణీ నిర్వహించారు. తర్వాత జయంతి పురం తండా మీదిగా రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలోకి ప్రవేశించి, రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ కాలనీ మీదుగా ఊరేగింపు ముగించుకొని గణపతి దేవాలయంలో కాగడాలను అర్పించారు. ఈ కార్యక్రమంలో సంగీత ధ్వనులతో యువత ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.





### కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రెసిడెంట్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆశిష్ కుమార్ శ్రీవాస్తవ, వైస్ ప్రెసిడెంట్ ఎస్ .వి.ఆర్. కే మూర్తిరావు , సీనియర్ జనరల్ మేనేజర్ అకౌంట్ అండ్ అడ్మిన్ ఫరూక్ మహమ్మద్, హెచ్.ఆర్ రామకృష్ణ సాయి తదితరులు పాల్గొన్నారు. ఫ్యాక్టరీ ఉద్యోగులు, కాలనీ నివాసులు, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు రామ్ కో సిమెంట్ అన్ని విభాగాల ఉద్యోగులుఈ ర్యాలీలో పాల్గొన్నారు.

### సాయంత్రం 6:00గంటలకు అన్నదాన కార్యక్రమం తో పాటు ,సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిం చారు.

### రామస్వామి రాజా జన్మదిన వేడుకల ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్

రాంకో సిమెంట్ వ్యవస్థాపకులు పీఏసీ రామస్వామి రాజా 131వ జయంతి వేడుకల సందర్భంగా రాంకో సిమెంట్స్ వారు నిర్వహించిన భారీ ర్యాలీ జగ్గయ్యపేటకు ప్రవేశించిన సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ ర్యాలీకి స్వాగతం పలికారు. చిన్న సెంటర్ వరకు ర్యాలీలో పాల్గొని రామస్వామి రాజా చిత్రపటానికి నివాళులర్పించారు. శివానంద ట్రస్ట్ వద్ద పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువ నేత నియోజకవర్గం శ్రీరామ్ చినబాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా తదితర నేతలు ప్రముఖులు పాల్గొన్నారు.



రామస్వామి రాజా జన్మదిన వేడుకలలో పాల్గొన్న జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను.

రాంకో సిమెంట్ వ్యవస్థాపకులు పిఏసి రామస్వామి రాజా 131వ జయంతి వేడుకల సందర్భంగా నిర్వహించిన భారీ ర్యాలీలో జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొని రామస్వామి రాజా చిత్రపటం వద్ద నివాళులర్పించారు. శివానంద ట్రస్ట్ పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పెద్దలకు దుప్పట్లను అందించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది సామినేని రాము తదితర జనసేన నేతలు పాల్గొన్నారు.

### ర్యాలీలో పాల్గొన్నవైయస్సార్ కాంగ్రెస్ నేత తన్నీరు నాగేశ్వరరావు

రామస్వామి రాజా 131వ జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన భారీ ర్యాలీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు పాల్గొన్నారు. సెంటర్ వద్ద ర్యాలీలో పాల్గొని రామస్వామి రాజా చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు బూడిద నర్సింహారావు శివరాత్రి పృథ్వీరాజ్ పింగళి నరసింహ రెడ్డి రామిని ఉపేందర్ రెడ్డి తదితర నేతలు ప్రముఖులు పాల్గొన్నారు.

# రబీ ధాన్యం సేకరణ కొరకు 379 కేంద్రాలు ఏర్పాటు

రైతులు గిట్టుబాటు ధరకు ధాన్యం విక్రయాలు చేసుకోవాలి

రైతు సేవా కేంద్రాలు వినియోగించు కోవాలి

టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు కలెక్టర్ మహేష్ కుమార్

అమలాపురం ఏప్రిల్ 24 మనం ప్రతినిధి డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రబీ 2024 25 సీజన్లో జిల్లాలో 379 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా ఏప్రిల్ 2025 మొదటి వారం నుంచి సాధారణ రకం ధాన్యమునకు క్వింటాలుకు రూ. 2,300 లు మరియు గ్రేడ్-ఏ రకం ధాన్యమునకు క్వింటాలుకు రూ.2,320 లు కొనుగోలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు ధాన్యం సేకరణ క్రమంలో తేమ శాతం లో ఎటువంటి ఇబ్బంది రాకుండా రైతు సేవా కేంద్రాలు (అర్ ఎస్ కే ) మరియు రైస్ మిల్లులలో ఒకే కంపెనీకి సంబంధించిన తేమ నిర్ధారణ యంత్రాలను ఏర్పాటు చేయడం జరిగినది. జిల్లాలో మండలాల




వారీగా బహిరంగ మార్కెట్ ద్వారా ధాన్యం సేకరణను ప్రోత్సహించాలని మండల వ్యవసాయ అధికారులను మరియు రైతు సేవా కేంద్రాల సిబ్బందికి సూచించారు. బహిరంగ మార్కెట్లో ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాల్సిందిగా రైస్ మిల్లర్లకు సూచించారు. అర్ ఎస్ కే సిబ్బంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసినప్పుడు ట్రక్ షీట్ తీసిన వెంటనే ఎఫ్ టీ ఓ లను కూడా జనరేట్ చేసి వారి ఖాతాలలో 24 గంటల లోపు నగదు జమ అయ్యే విధంగా చూడాలని అదేవిధంగా రైతు అందుబాటులో లేని సమయంలో వారి నామినీ యొక్క వేలు ముద్ర తో ఎఫ్ టీ ఓ జనరేట్ చేయాలని రైతు సేవా కేంద్రాల సిబ్బందికి సూచించారు. ధాన్యం అమ్మడానికి సంబంధించి వాట్సప్ షెడ్యూలింగ్ పై రైతులకు అవగాహన కల్పించాలని మరియు ప్రతి అర్ ఎస్ కే సిబ్బంది రైతుల సమస్యలను పూర్తిగా విని, వెంటనే వాటిని పరిష్కరించాలని సూచించారు. రాబోయే మూడు వారాలు ధాన్యం సేకరణలో చాలా కీలకమని అందరూ అందుబాటులో ఉండి వారి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. వాతావరణంలో ఎటువంటి మార్పులు ఉన్నా ముందుగానే రైతులను అప్రమత్తం చేయాలని, వర్షాలు పడే అవకాశం ఉంటే జిల్లాలో ఉన్న పిఏసిఎస్(పి ఏ సి ఎస్ ద్వారా అందుబాటులో ఉన్న బరకాలను (టార్పాలిన్స్) వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా సంయుక్త కలెక్టర్ టి.నిశాంతి, మరియు అమలాపురం ఆర్డీవో కె.మాధవి , కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్ రామచంద్రాపురం ఆర్డీవో డి.అఖిల మరియు జిల్లా పౌరసరఫరాల మేనేజరు,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, మండల తహసిల్దార్లు, ఎంపీవోలు,రైస్ మిల్లర్లు,వివిధ శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతులకు ఎటువంటి సందేహాలు ఉన్నా జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్లు ౦91 83094 32487 మరియు ౦91 94416 92275 లకు ఉదయం 8 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నేరుగా ఫోన్ చేసి సంప్రదించవచ్చు నని వారు తెలిపారు

# వార్డు మెంబర్ గా గెలవలేని గుడాల గోపి కి మాట్లాడే అర్హత లేదు

**వైసీపీలోనే నేర సంస్కృతి గల నాయకులు ఉన్నారు**

**పలువురు టిడిపి నాయకులు స్పష్టం**

పాలకొల్లు, ఏప్రిల్ 25,మనం ప్రతినిధి :వైసీపీలోనే నేర సంస్కృతి ఉందని, వార్డు మెంబర్ గా గెలవలేని వైసిపి నాయకుడు గుడాల గోపికి మాట్లాడే అర్హత లేదని టిడిపికి చెందిన పలువురు నాయకులు స్పష్టం చేశారు. పాలకొల్లులో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు ఆఫీస్ కార్యాలయంలో గురువారం పాలకొల్లు, ఎలమంచిలి పార్టీ అధ్యక్షులు కోడి విజయ భాస్కర్, మామిడి శెట్టి పెద్దిరాజు, పాలకొల్లు మండల పార్టీ కార్యదర్శి పాముల రజనీ కుమార్, పార్టీ రాష్ట్ర బీసీ విభాగ ప్రధాన కార్యదర్శి కడలి గోపి, మాజీ ఎంపీపీ దాసరి రత్నం రాజు తదితరులు మాట్లాడారు. ఇటీవల వైసిపి కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారంటూ మంత్రి రామానాయుడు పై గుడాల గోపి చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ అవస్థవాలన్నారు . నాయకులు మాట్లాడుతూ అక్రమ కేసులు బనాయించే సంస్కృతి వైసీపీ దే గానీ మాది కాదన్నారు. గత జగన్ ప్రభుత్వంలో మంత్రి రామానాయుడు పై 25 అక్రమ కేసులు బనయించడంతోపాటు ఇతర నాయకుల పైన కేసులు పెట్టలేదా అని ప్రశ్నించారు. ఎన్టీఆర్ టిడ్కో గృహాల వద్ద జరిగిన సభలో ఎటువంటి పదవులు ప్రోటోకాల్ లేని వైసిపి నాయకులు వేదిక పైకి ఎక్కి ప్రోటోకాల్ ఉండి అధ్యక్షత వహించాల్సిన రామానాయుడు ను, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ ను వేదిక పైకి ఎక్కకుండా గెంటేసి ఎదుటి దాడి చేసిన సంగతి ప్రజలందరికీ తెలుసునా అన్నారు. తిరిగి ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టారన్నారు.ఆనాడు జరిగిన సంఘటనపై ఈరోజు మా పై కేసులు పెడుతున్నారని గోపి చెప్పడం విడ్డూరంగా ఉందని మేము ఆనాడే కేసు పెట్టిన అధికారంలో ఉండి నమోదు కాకుండా తొక్కేశారని అప్పటి కేసును ఇప్పుడు పోలీసులు వెలికి దీశారన్నారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సభలోను మంత్రి రామానాయుడు కి మైక్ ఇవ్వకుండా అవమానపరిచిన విషయము ప్రజలకు తెలుసునన్నారు. ఇటీవల ఎలమంచిలి



ఎంపీపీ ఎన్నికల సమయంలోనూ వైసీపీ నాయకులు దాడి చేశారన్నారు. మొదటినుంచి వైసీపీలో నేర చరిత్ర గల నాయకులు రాజకీయ ముసుగులో అక్రమ సంపాదనకు పాల్పడ్డారని అందుకు నిదర్శనం ఇటీవల క్రికెట్ బెట్టింగ్ నిర్వహణ ముఠాలో మీ నాయకుడే ఉన్నాడని తెలిపారు. ఇది మేం చెబుతున్నది కాదని స్వయంగా పోలీసులు దాడి చేసిన సమయంలో 10 సెల్ ఫోన్లు, రెండు లాప్టాప్ లు, నగదు, కారుతో సహా పట్టుబడిన ముఠాలోని వ్యక్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు. అటువంటి నాయకుడు వలన వేలాది మంది యువత జీవితాలు బెట్టింగుకు బలైపోతున్నాయని, అందుకు తాజాగా ఓ యువకుడు ఉరి వేసుకున్న సంఘటన వివరించారు. మీ పార్టీలో నాయకుడు బెట్టింగ్ కార్యకలాపాలను పదేళ్లుగా నిర్వహిస్తున్నాడని, లక్షలాది రూపాయలు సంపాదించాడని పోలీసులే తెలిపారు. రౌడీయిజం,గుండా ఇజం, దౌర్జన్యం, కక్షలు, సెటిల్మెంట్లు అసాంఘిక కార్యకలాపాలతో చలామణి అయ్యే అటువంటి నాయకులను వైసీపీ నుంచి సస్పెండ్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. నేర ప్రవృత్తి గల పార్టీలో చలామణి అవుతున్న గోపి కి రామానాయుడు గురించి మాట్లాడితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు.పాలకొల్లు నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి విశ్రాంతి లేకుండా మంత్రి రామానాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని అందుకు వందల కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులే నిదర్శనం అన్నారు. ప్రధానంగా పెద్ద ఎత్తున సీసీ రహదారులు, డ్రైన్లు, మంచినీటి పథకం పనులు, రైతులకు పంట, మురుగు కాలువల వెంబడి గ్రావెల్ రహదారులు, మట్టి తవ్వకం పనులు, ఇతర అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. మరీ ముఖ్యంగా ఎనిమిది కోట్లతో గోదావరి ఏటిగట్టు పనులు, 14 కోట్లతో దమయ్య పర్తి మురుగు కాలువ పనులు ఇలా ఎన్నో పనులు జరుగుతున్నాయి అన్నారు. జరుగుతున్న అభివృద్ధిని చూసి వైసీపీ నాయకులు వార్వలేకపోతున్నారన్నారు. టిడిపి నాయకులు పెచ్చెట్టి వెంకటేశ్వరరావు, సాగ సత్యనారాయణ, బిరుదుకోట శేఖర్, కొల్లు పవన్, పాలవలస తులసిరావు, అందే కోటి వీరభద్రం, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## గెద్దనపల్లి పంచాయతీ లో గ్రామ సభ




కాత్రేనికోన ఏప్రిల్ 24 మనం న్యూస్ : పంచాయతీ రాజ్ ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించుకొని గెద్ద న పల్లి గ్రామం లో సర్పంచ్ దంతులూరి సీతా రామ కృష్ణం రాజు అధ్యక్షతన గురువారం గ్రామ సభ ను నిర్వహించడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి ఎం టి వి వర్మ తెలిపారు. కార్యక్రమం లో భాగంగా పంచాయతీ రాజ్ దినోత్సవం ఆవశ్యకత ను గురించి తెలిపారు గ్రామ స్థాయి లో సర్పంచ్, వార్డ్ మెంబెర్స్, పంచాయతీ కార్యదర్శి కలిపి పంచాయతీ ని అభివృద్ధి పదం లో ముందుకు తీసుకుని వెళ్ళడానికి అవకాశం కలుగుతుందని, గ్రామాలు అభివృద్ధి ద్వారా మండలాలు, జిల్లాలు, రాష్ట్రాలు అభివృద్ధి జరుగుతాయని తెలిపారు. గ్రామ సభ ద్వారా పంచాయతీ లో అవసరమైన కార్యక్రమాలు అమోదించి కార్యక్రమాలు చేపట్టడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమం లో సర్పంచ్ దంతు లూరి సీతా రామ కృష్ణం రాజు,నీటి సంఘం అధ్యక్షులు పిన్నమరాజు రంగ రాజు,మాజీ ఎంపీటీసీ కముజు లక్ష్మి రమణ రావు, మాజీ సర్పంచ్ గిడ్డి వెంకట రమణ నాగ రాజు సంసాని మోహన్ కృష్ణ, కోరుమిల్లి శ్రీనివాస్, పి వెంకట సూర్య నారాయణ, వార్డ్ మెంబెర్ అలివేలు మంగ,గోడి వెంకట్రావు, ,అంగన్వాడీ కార్యకర్తలు,యానిమేటర్స్,సచివాలయం సిబ్బంది, మహిళలు, గ్రీన్ అంబాసిడర్ లు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పంచాయతీ దినోత్సవ వేడుకలు



యు.కొత్తపల్లి ఏప్రిల్ 24(మనం న్యూస్) మండలంలో ఘనంగా పంచాయతీ దినోత్సవ వేడుకలు నిర్వహించారు గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రవికుమార్ ఆధ్వర్యంలో మండల అధికారులు పంచాయతీ దినోత్సవ వేడుకల్లో పాల్గొని అంబేద్కర్, గాంధీ చిత్రపటాలకు పూలమాలవేసి తొలిత నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీ దినోత్సవ వేడుకల్లో భాగంగా గ్రామాల అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో పంచాయతీ దినోత్సవ వేడుకలు జాతీయస్థాయిలో నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, యు పి ఆర్ డి తదితరులు పాల్గొన్నారు

## గృహప్రవేశ కార్యక్రమం లో ఉచ్చిల రవి



అమలాపురం ఏప్రిల్ 24 మనం న్యూస్ మల్కాజ్ గిరి మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయి గూడ లో బదుగు యాకోబు, భాగ్యమ్మ దంపతులు చే నూతనం గా నిర్మించిన గృహం నందు నూతన గృహప్రవేశ కార్యక్రమం గురువారం నిర్వహించారు కార్యక్రమం లో డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ జిల్లా సెక్రటరీ ఉచ్చిల రవి కుమార్ భార్య జ్ఞాన శ్రీ, కుమారులు ప్రశాంత్, వినయ్ లతో కుటుంబ సమేతం గా హాజరయ్యారు. యాకోబు భాగ్యమ్మ దంపతులు కు శుభాకాంక్షలు తెలిపారు . కార్యక్రమం లో నూతన గృహప్రవేశం కార్యక్రమం ఉచ్చిల బాలు మల్లిఖార్జున, కృష్ణ,గణేష్, రాజు శ్యాం తదితరులు కార్యక్రమం లో పాల్గొన్నట్లు ఉచ్చిల రవి కుమార్ తెలిపారు

## ఉగ్రవాదం నశించాలని కోరుతూ




కాత్రేనికోన ఏప్రిల్ 24 మనం న్యూస్ హిమగిరుల అందాలతో.. చల్లని వాతావరణంలో ప్రశాంతవంతం గా ఉన్న కాశ్మీరులో మొన్న జరిగిన మత ప్రాతిపదికన పరాయి దేశపు ఉగ్రవాదులు జరిపైన అతి క్రూరమైన మారణహోమంలో పదుల సంఖ్యంలో మృగాలైన ముష్కరుల చేతిలో కాశ్మీరు అందాలని చూడడానికి వచ్చిన సుమారు 27 మంది అమాయకులైన యాత్రికులను అతి దారుణంగా చంపబడ్డారు

**ఎందుకు ఈ ద్వేషాలు**

**ఎందుకు ఈ మత ఘర్షణలు**

పహల్గాం లో జరిగిన ఈ దారుణమైన సంఘటనతో యావత్తు ప్రపంచం ఒక్కసారిగా ఉలిక్కిపడింది

దీనికి కారణమైన ఉగ్రవాదాన్ని దాన్ని ప్రేరేపిస్తున్న దేశాలు తప్పనిసరిగా శిక్ష అనుభవించాలని కోరుకుంటూ

ఈ మారణకాండలో అసువులు బాసిన వీరులు అందరికీ శోకతప్త హృదయాలతో%ౌ% అంజలి ఘటిస్తూ కాత్రేనికోన కు చెందిన చిత్ర కారుడు

అంజి ఆకొండి గీసిన చిత్రం ప్రస్తుత పరిస్థితి ని తెలుపుతుంది

## పహల్గావ్ ఉగ్రదాడిని నిరసిస్తూ జగ్గయ్యపేటలో న్యాయవాదుల నిరసన ర్యాలీ



జగ్గయ్యపేట ఏప్రిల్ 24 మనం న్యూస్ జమ్మూ కాశ్మీర్లోని పహల్గవ్ వద్ద ఉగ్రవాదులు జరిపిన దాడిని నిరసిస్తూ జగ్గయ్యపేటలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన శాంతి ర్యాలీ నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నే పాక సుందర్రావు ఆధ్వర్యంలో న్యాయవాదులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులను ఉక్కుపాదంతో అణచివేయాలని డిమాండ్ చేశారు.

### బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదుల విధుల బహిష్కరణ

జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గావ్ వద్ద ఉగ్రవాదులు క్రూర అమానుష దాటిన ఖండిస్తూ జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నే పాగ సుందర్ రావు ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నే పాగసుందరరావు, దాసరి నాగేశ్వరరావు పి సత్య శ్రీనివాస్ శ్యామల నరసింహారెడ్డి గోనెల వెంకటేశ్వర్లు వంగల నరసింహారావు రావూరి ప్రసాద్ ఎం ఆంజనేయులు కె ప్రతాపరెడ్డి చిన్న గాంధీ ఓర్సు గురువులు రాజు అంకమరాజు దాసరి కృష్ణ ఉమామహేశ్వరరావు మహంతి తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## కె13 5జీని విడుదల చేసిన ఒప్పో




గాంధీనగర్ ఏప్రిల్ 24 మనం న్యూస్: కె13 5జీని ఒప్పో ఇండియా విడుదల చేసింది. ఇది విద్యుత్ సామర్థ్యం, ప్రీమియం వినియోగదారు అనుభవంతో ఓవర్ పవర్డ్ పనితీరు అనుభవాన్ని అందించేలా తయారు చేశారు. స్నాప్డ్రాగన్ 6 జెన్ 4 మొబైల్ ప్లాట్ఫామ్తో నడిచే ఈ పరికరం 80 డబ్ల్యూ సుపర్వోక్ ఫాస్ట్ ఛార్జర్తో కూడిన 7000 ఎంఏహెచ్ గ్రాఫైట్ బ్యాటరీ, సెగ్మెంట్ లీడింగ్ వేసే కూలింగ్, అమోలెడ్ డిస్ప్లే, ఇంటెలిజెంట్ నెట్వర్క్ ఆప్టిమైజేషన్ను కలిగి ఉంది. మృదువైన మల్టీ టాస్కింగ్, ఇమ్మర్సివ్ గేమింగ్, దీర్ఘకాలిక బ్యాటరీ లైఫ్తో పాటు నమ్మకమైన కనెక్టివిటీని అందిస్తుంది. ఒప్పో కె13 5జీ తన విభాగంలో పనితీరును పునర్నిర్వచించేందుకు అధునాతన ఇంజనీరింగ్, శుద్ధి చేసిన డిజైన్తో కలిపి అర్థవంతమైన ఆవిష్కరణకు ఒప్పో నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

## జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన హత్యాకాండను ఖండిస్తూ జర్నలిస్టులు ర్యాలీ




రావులపాలెం ఏప్రిల్ 24 మనం న్యూస్. జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన హత్యాకాండను ఖండిస్తూ, అసువులు బాసిన పర్యాటకుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆశిస్తూ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, స్థానికులతో కలిసి గురువారం సాయంత్రం రావులపాలెంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక కళా వెంకట్రావు సెంటర్ నుంచి జాతీయ రహదారి, రింగ్ రోడ్డుల మీదుగా శాంతి ర్యాలీ నిర్వహించి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన పర్యాటకుల ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ భారతదేశానికి తలమానికంగా నిలిచే కాశ్మీర్ లో రక్తపాతం సృష్టించిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొని నిరసన తెలిపారు.

## కళాశాల యాజమాన్యం వల్లే మా కుమారుని మరణం






- **కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి**
- **మెడికల్ విద్యార్థి శీరం ప్రణీత్ ఆత్మహత్యపై తల్లిదండ్రులు సంచలన ఆరోపణలు**

గాంధీనగర్ ఏప్రిల్ 24 మనం న్యూస్ : విశాఖపట్నంలో మెడికల్ కాలేజ్ విద్యార్థి శీరం ప్రణీత్ ఆత్మహత్య ఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు సంచలన ఆరోపణలు చేశారు. ఈ విషయంపై వన్ టౌన్ బ్రాహ్మణ వీధిలోని వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైజాగ్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ నాలుగవ సంవత్సరం చదువుతున్న తమ కుమారుడు శీరం దత్త ప్రణీత్ మృతి విషయంలో అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. కాలేజ్ డీన్ పి వీ సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ వేధింపులు వల్లే ఆత్మహత్య జరిగిందన్నారు. సంఘటనా స్థలంలో ఆనవాళ్ళు లేకుండా ఆత్మహత్య జరిగిన ప్రాంతాన్ని కళాశాల యాజమాన్యం శుభ్రం చేసిందన్నారు. కాలేజ్ డీన్ పి వీ సుధాకర్ పై గతంలో లైంగిక వేధింపుల ఆరోపణలు కూడా వచ్చాయన్నారు. కాలేజ్ యాజమాన్యానికి ప్రజా ప్రతినిధులు , పారిశ్రామికవేత్తల అండదండలు ఉండడంతో కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు.ప్రజా ప్రతినిధులు, ప్రముఖ పారిశ్రామికవేత్త వత్తిడికీ తలొగ్గిన పోలీసులు, డీన్ ,వైస్ ప్రిన్సిపల్ పై ఏ విధమైన చర్యలు తీసుకోలేదన్నారు. గత రెండేళ్లలో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారని, వరుస ఘటనలు జరుగుతున్న పోలీసులు, ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు. తమ కుమారుని మరణం పట్ల తగిన దర్యాప్తు చేసి కారకులైన వారిని శిక్షించాలని కోరారు. డీన్, వైస్ ప్రిన్సిపల్ యొక్క విద్యా అర్హతను కూడా రద్దుచేసి వారు ఇకపై ఏ కళాశాలలో చేరకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో విద్యార్థి కుటుంబ సభ్యులు రవి ప్రసాద్ గంగా భవాని, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం దాడిని ఖండిస్తూ అల్లూరులో కొవ్వొత్తుల ర్యాలీ చేయించిన దావు నాగరాజు



ముదినేపల్లి ఏప్రిల్ 24 మనం న్యూస్: ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లి మండలం అల్లూరు గ్రామంలో ఎన్టీ రామారావు విగ్రహం వద్ద రాత్రి 7:30 నిమిషాలకు లిజమ్మూ కాశ్మీర్ లోని పహాల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ అల్లూరు సెంటర్ లో ఎన్టీ రామారావు విగ్రహం వద్ద కైకలూరు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు దావు నాగరాజు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ చేయడం జరిగింది జమ్మూ కాశ్మీర్లోని పహాల్గామ్లో జరిగిన ఉగ్రదాడిలో 28 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు, 20 మందికి పైగా గాయపడ్డారు ఈ ఉగ్రవాద దాడిలో తెలుగురాష్ట్రాలకు చెందిన జెఎస్ చంద్రమౌళి మరియు మధుసూదన్ ప్రాణాలు కోల్పోయారు వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నీలిపల్లి సన్యాసిరావు ముంద్రు బాలరాజు దాసరి శ్రీను కాసాని బాల యేసు బొమ్మన బోయిన వెంకటరత్నం ప్రతి శివశంకర్ లుక్కా దుర్గారావు కులమట్ల రాము వట్టిపల్లి సుకుమార్ దావు శ్రీనివాసులు దాసరి ఆంజనేయులు దావు యువ మణికంఠ శీలం సురేష్ బాబు గంగుల శ్రీరాములు నీలపాల మధుసూదన్ రావు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం



రావులపాలెం ఏప్రిల్ 24 మనం న్యూస్. జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవం సంధర్భముగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఇ మహేశ్వరావు ఆధ్వర్యంలో గురువారం పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ వ్యవస్థను పటిష్టం చేయడానికి కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం మూడవ అంచెగా, కేంద్ర ప్రభుత్వం, గ్రామీణ సమాజంల మధ్య ప్రాథమిక అనుసంధానంగా, గ్రామీణ భారతదేశంలో జీవన సౌలభ్యం, వ్యాపార సౌలభ్యం ప్రోత్సహించడంలో పంచాయతీలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. దేశ వ్యాప్తంగా గ్రామ పంచాయతీ ల స్వావలంబనను ప్రోత్సహించడంలో స్థిరమైన జీవనోపాధిని సృష్టించడంలో సమగ్ర అభివృద్ధికి మద్దతు ఇవ్వడంలోను, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు ముందుకు తీసుకెళ్లడంలో ఈ శాఖ కీలకమన్నారు. అలాగే ఉత్తమ పనితీరు కనబరిచిన పంచాయతీలకు ప్రోత్సాహకాలు అవార్డులు అందచేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ లు ఆర్ నాగకుమార్, బి శ్రీనివాస రాజు, ఎపిడి జి మల్లికార్జున రావు, ఎపిఓ కవిత, మండల పరిషత్ ఎఓ మంగతాయారు, ఈఓపిఆర్ డి గంగుల క్రృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో మెరిసిన వాణి విద్యార్థులు



హనుమాన్ జంక్షన్ : ఏప్రిల్ 24 మనం న్యూస్ వీరవల్లి గ్రామ ప్రముఖులు లంక బాబు సురేంద్ర మోహన్ బెనర్జీ ,పిల్లా అనిత,పిల్లా రామారావు,గుండపనేని ఉమా వరప్రసాద్, కలపాల రాజాబాబు మరియు లంక అజయ్ లు వేర్వేరుగా అభినందన సభలు గురువారం వీరవల్లిలో నిర్వహించారు. వాణి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు 10 వ తరగతిలో షేక్ జలీల, జి.శ్రావ్యశ్రీ విజయందున్దుబి మ్రోగించి 590,,589 మార్కులు సాధించి మండలంలోనే ప్రథమస్థానం, ద్వితీయస్థానం సాధించారు, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు నందిగం రవికుమార్ ని ముందుగా గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన ప్రతిభావంతులైన వాణి విద్యానికేతన్ విద్యార్థులను ఘనంగా సత్కరించి అభినందించారు, ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రవికుమార్ నిబద్ధతను మరియు పాఠశాల ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. విద్యార్థులను సరైన దారిలో నడిపిస్తూ వారిని ఈ స్థాయికి చేర్చడంలో రవికుమార్ పాత్రను కొనియాడారు. వాణి విద్యానికేతన్ విద్యార్థులు సాధించిన ఈ విజయం మండలానికి గర్వకారణంగా ఉందని వారు తెలిపారు.విద్యార్థులకు అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. మండల విద్యాశాఖాధికారి రాం బాలా సింగ్ ప్రతేకంగా అభినందించారు.

## నాటుసారా అనర్థాలు కొయ్యురులో చైతన్య సదస్సు



హనుమాన్ జంక్షన్ : ఏప్రిల్ 24ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ గన్నవరం పరిధిలోని బాపులపాడు మండలంలో గల కొయ్యూరు గ్రామంలో నవోదయం 2.0 లో భాగంగా విజయవాడ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ యు. సుబ్బారావు ఆధ్వర్యంలో నాటు సారాయి నిర్మూలన మరియు నాటు సారాయి వలన కలిగే అనర్థాలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. నాటు సారాయి సేవించడం, తయారు చేయడం, అమ్మటం, చట్ట ప్రకారం నేరమని వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కొల్లి వీరవెంకట సత్యనారాయణ ,గ్రామ ప్రముఖులు కొల్లి లక్ష్మి నారాయణ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కొయ్యూరు గ్రామ విఆర్ఓ, పంచాయతీ కార్యదర్శి,ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు గన్నవరం ఎక్సైజ్ సిఐ డి.సురేఖ,ఎస్సై సి హెచ్ అల్లూరయ్య సిబ్బంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అగ్ని కి ఆహుత్తైన పంటపొలాలను సందర్శించిన ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న...!!!

**బాధిత రైతలకు అండగా ఉంటాం...!!!**

**షార్ట్ సర్క్యూట్ వల్లనే మంటలు అంటుకున్నాయి అని ఆరోపిస్తున్న గ్రామస్తులు...!!!**



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 24 మనం న్యూస్ ఇబ్రహీంపట్నం మండలం కొటికలపూడి గ్రామంలో బుధవారం అగ్నికి ఆహుతైన పంట పొలాలను స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మండల ఎంపీపీ పాలడుగు జోత్స్న అధికారులతో కలసి సందర్శించారు. కొటికలపూడి గ్రామంలోని పంటపొలాలను గురువారం సాయంత్రం ఎలక్ట్రికల్ ఏఈ, ఎండిఓ, గ్రామ వి ఆర్ ఓ, గ్రామ కార్యదర్శి తదితర అధికారులతో కలిసి సందర్శించారు. సన్న కారు రైతులు ఆరు కాలం శ్రమించి పంట చేతికి వచ్చిన సమయంలో ఇలా జరగటం చాలా దారుణం అని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులను చూసి చలించి పోయారు. షార్ట్ సర్క్యూట్ వల్లనే ప్రమాదం జరిగిందని గ్రామస్తులు ఆరోపిస్తున్న నేపథ్యంలో ఎలక్ట్రికల్ ఏఈ ను వెంటనే తగు చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వం దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకువెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రమాదంలో బాధ్యత కుటుంబాలన్నీ ఎస్సీ వర్గానికి చెందిన కుటుంబాలు కావడం చేత వారు మరల తిరిగి కోలుకోలేని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాలడుగు దుర్గాప్రసాద్, బండి వెంకటరావు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కొటికలపూడి మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ గోవిందరావు మృతి

**ఎంపీపీ పాలడుగు జోత్స్న పరామర్శ**



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 24 మనం న్యూస్కొటికలపూడి మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జొన్నలగడ్డ గోవిందరావు 83 సంవత్సరాలు (గురువారం )మృతి చెందారు. స్థానిక తెలుగుదేశం పార్టీ బండి వెంకటరావు ద్వారా ఈ సమాచారం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు జోత్స్న పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతునికి ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. 1988 నుండి 1995 వరకు గ్రామ సర్పంచిగా బాధ్యతలు నిర్వహించారు. ఆ హయాంలో గ్రామ అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేపట్టారని గ్రామస్తులు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాలడుగు దుర్గాప్రసాద్, బండి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ



ముదినేపల్లి ఏప్రిల్ 24 (మనం ప్రతినిధి) ఉగ్రవాదులు దాడి లో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని ముది నేపల్లిలో బిజెపి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు జమ్మూ కాశ్మీర్లోని పహాల్గామ్లో జరిగిన ఉగ్రదాడిలో 28 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు, 20 మందికి పైగా గాయపడ్డారు ఈ ఉగ్రవాద దాడిలో తెలుగురాష్ట్రాలకు చెందిన జెఎస్ చంద్రమౌళి, మధుసూదన్ ప్రాణాలు కోల్పోయారు వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఈ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కోటప్రోలు కృష్ణ, సత్య వోలు నాగలక్ష్మి, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పూర్ణచంద్రావు, ఒత్తుమిల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు